ప్రజాజ్యోతి
గురువారం ఏప్రిల్, 16,2026
12 పేజీలు
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి



## కాంగ్రెస్ ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ...

08

రేవంత్ రెడ్డి కోటరీ లో బ్యాండ్ మేళం బ్యాచ్..
మాజీ మంత్రి జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు...



# ప్రజా సంక్షేమమే లక్ష్యం

**ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి**

**ఇందిరమ్మ ఇండ్ల కోసం డబ్బులు వసూలు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు**

**మంథనిలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాల పంపిణీ లో..**

**రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**




**మంథని, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి):**

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి మంథని లోని శివ కిరణ్ గార్డెన్స్ లో మంథని నియోజకవర్గ పరిధిలోని సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ, అంగన్వాడి టీచర్లకు మొబైల్ ఫోన్లు, గ్యాస్ స్టౌ పంపిణీ , ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదంతో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వ పాలన వచ్చిందని, ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల

..మిగతా 2లో

## వేములవాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని ములవాగు ఇసుక రీచ్ ఆకస్మిక తనిఖీ

**అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.**

**వేములవాడ డిఎస్పీ శ్రీనివాసులు.**



13

## రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడమే సంస్థ ప్రధాన లక్ష్యం..

సీడ్స్ కార్పొరేషన్ విత్తనాలనే రైతులు వాడాలి..

ప్రకటనలు చూసి మోసపోవద్దు

విత్తనాల కొనుగోలులో రైతుల అప్రమత్తంగా వ్యవహరించాలి

తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి



12



## క్రీడా స్ఫూర్తి పెంపొందించేందుకు
# ‘కేసీఆర్ కప్’ ప్రారంభం

**వేములవాడ,ఏప్రిల్,15:ప్రజాజ్యోతి**

వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామంలో ‘కేసీఆర్ కప్’ క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్‌ను బీఆర్ఎస్ రూరల్ మండల అధ్యక్షుడు గోస్కుల రవి టాస్ వేసి ప్రారంభించారు. కార్యక్రమానికి ముందు పాల్గొన్న క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకుని అభినందించారు. ఈ సందర్భంగా గోస్కుల రవి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా 2001లో కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీని స్థాపించిన విషయాన్ని గుర్తు చేశారు. పార్టీ స్థాపనకు 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా నిర్వహిస్తున్న సిల్వర్ జూబ్లీ వేడుకల్లో భాగంగా యువతను ప్రోత్సహించేందుకు ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువత క్రీడల్లో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని, గెలుపుఓటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇల్లందుల లాస్య ప్రణీత్, మాజీ సర్పంచ్ కటకం మల్లేశం, పెంద్యాల తిరుపతి, శ్రీనివాస్ రెడ్డి, వెల్మ బాల్‌రెడ్డి, సుమన్, నాయకులు పెంద్యాల శంకర్, పశుల అంజిబాబు, పార్టీ నాయకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## పోతిరెడ్డి పల్లెలో గేదె దూడ పైచిరుత పంజా......
# గ్రామస్తులు భయాందోళన.....

**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డిపేట మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో చిరుత పులి సంచార కలకలం రేపింది గ్రామానికి చెందిన ఒక రైతు పసుపు కొట్టంలో కట్టివేసిన గేద దూడపై చిరుత దాడి చేసి చంపి తినడం కార్మికులకు భయాందోళన గురిచేసింది గ్రామ శివారు లో అటవీ ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది .ప్రతిరోజు మాదిరిగానే పశువులను కొట్టంలో కట్టువేసి వెళ్లిన రైతు తెల్లవారుజామున వచ్చి చూడగానే గేదె దూడ మృతదేహాన్ని గుర్తించాడు. ఈ విషయాన్ని వెంటనే గ్రామస్తులకు తెలియజేయడంతో వార్త క్షణాల్లో గ్రామవంతం వ్యాపించింది.

ఈ సంఘటన గ్రామస్తులు తీవ్ర భయాందోళన గుర్తై అటవీ ప్రాంత సమీపంలో ఉన్న పశువుల కొట్టాల వద్ద అప్రమత్తంగా ఉండాలని గ్రామ ప్రజలు సూచించారు .అటవీ శాఖ వారికి సమాచారము అందించారు పిల్లలు మహిళలు ఒంటరిగా బయటకు వెళ్ళవద్దని హెచ్చరించారు .సమాచారం అందుకున్న అటవీశాఖ మరియు పోలీస్ శాఖ అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. చిరుత సంచారం ఉన్న నేపథ్యంలో గ్రామ ప్రజలు జాగ్రత్తగా ఉండాలని రాత్రివేళ పశువులను బలమైన గోడలతో ఉన్న కొట్టాలోనే ఉంచాలని అధికారులు సూచించారు.





# ప్రజా సంక్షేమమే లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి**

వ్యవధిలో మహాలక్ష్మి పథకం క్రింద డిసెంబర్ 9 నుంచి ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం ప్రారంభించామని, ఇప్పటి వరకు 290 కోట్ల పైగా జీరో టికెట్స్ మహిళలకు జారీ చేయడం జరిగిందని, మహిళలు 10 వేల కోట్లకు పైగా డబ్బులు ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఆదా చేసుకున్నారని మంత్రి తెలిపారు. మంథని డిపో నుంచి మహిళలు చేసిన ఉచిత ప్రయాణాల వల్ల దాదాపు 67 కోట్ల రూపాయలు ఆదా అయ్యాయని తెలిపారు. నేడు అంగన్వాడి టీచర్లకు సెల్ ఫోన్, గ్యాస్ స్టవ్ లను పంపిణీ చేస్తున్నామని అన్నారు. సెల్ ఫోన్ ద్వారా సాంకేతికతంగా మరింత మెరుగైన సేవలు ప్రజలకు అందించే అవకాశం ఉంటుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి నిర్ణీత కాలంలో పనులు పూర్తయ్యే విధంగా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపాలని మంత్రి సూచించారు. మే నెల తర్వాత మరో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరం 3500 ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని అర్హులైన చివరి లబ్ధిదారుడి వరకు ఇందిరమ్మ ఇండ్లు చేరుతాయని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోసం ఎవరైనా రూపాయి వసూలు చేయాలని చూస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు కు బిల్లులు ఇప్పిస్తామని ఎవరైనా డబ్బులు అడిగితే వెంటనే ఫిర్యాదు చేయాలని, ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా బిల్లుల చెల్లింపు చేయడం జరుగుతుందని, ఎటువంటి సిఫార్సు నడువదని ఎవరికి ఇవ్వవద్దని మంత్రి పేర్కొన్నారు. రైతులకు ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరమే రెండు లక్షల రుణమాఫీ పూర్తి చేసామన్నారు. నిరుద్యోగ యువత కోసం గ్రూప్ 1 , గ్రూప్ 2, గ్రూప్ 3, గ్రూప్ 4, పోలీస్, విద్యా, వైద్య, ఇంజనీరింగ్, సంక్షేమ శాఖలో వివిధ పరీక్షలు విజయవంతంగా నిర్వహించి 70 వేలకు పైగా నియామక పత్రాలు పంపిణీ చేశామని అన్నారు. గత పాలకుల హయాంలో వడ్డీ లేని రుణాల కింద మహిళా సంఘాలకు ఒక్క రూపాయి కూడా రాలేదని, మన ప్రభుత్వం వచ్చిన తర్వాత రెగ్యులర్గా మహిళా సంఘాలకు వడ్డీ సొమ్ము పంపిణీ చేస్తున్నామన్నారు. మహిళా సాధికారత లక్ష్యంగా పెద్దపల్లి లో వీహబ్ ప్రారంభించడం జరిగిందని అన్నారు.

పిల్లలకు అంతర్జాతీయ స్థాయిలో విద్యా ప్రమాణాల తో చదువుకోవాలనే లక్ష్యంతో అడవిసోమన్ పల్లిలో 200 కోట్ల రూపాయల తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకులాలను నిర్మిస్తున్నామన్నారు. పేదలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించేందుకు కూడా అవసరమైన చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. ఆర్థిక వ్యవస్థ బాగు చేస్తూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ తప్పనిసరిగా అమలు చేస్తామని అన్నారు.

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రమాదాలు జరిగిన సంఘటనల్లో చాలా మంది బాధితులను ఆసుపత్రిలో జాయిన్ చేయడానికి ముందుకు రావడం లేదని, దీనిని నివారించేందుకు ప్రభుత్వం రహ వీర్



పేరుతో కొత్త పథకాన్ని ప్రవేశపెట్టిందని, ప్రమాదం జరిగినప్పుడు బాధితులను గోల్డెన్ అవర్ లో ఆసుపత్రిలో జాయిన్ చేస్తే రూ. 25 వేల ప్రోత్సాహకం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రమాదాలు జరిగిన సమయంలో ప్రైవేట్ ఆస్పత్రిలో జాయిన్ చేస్తే చికిత్స కోసం లక్షన్నర వరకు ప్రభుత్వం చెల్లిస్తుందని కలెక్టర్ తెలిపారు. అంతకు ముందు మంథని పట్టణంలో 32 లక్షల డిఎంఎఫ్టి నిధులతో చేపట్టిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల జె.బి.ఎస్ రినోవేషన్ పనులను మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి రామ్ రెడ్డి, మంథని ఆర్ డి ఓ సురేష్, ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# అంగన్వాడి కేంద్రాల్లో పోషణ పక్షోత్సవాలు

**ఎండపల్లి, ఏప్రిల్ 15, ప్రజా జ్యోతి**

మండలంలోని గుల్లకోటలోని అంగన్వాడి కేంద్రం 1 లో ఉపాధ్యాయురాలు పోడేటి సువర్ణ ఆధ్వర్యంలో పోషణ పక్షోత్సవాల కార్యక్రమం లో భాగంగా సామూహిక అన్న ప్రాసన కార్యక్రమం నిర్వహించారు,ఈ కార్యక్రమానికి గ్రామ .సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ హాజరై మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, సరైనా సమయానికి సరైన విటమిన్స్ కలిగిన ఆహారం తీసుకోవాలని,వ్యాయమం చేయాలని,ప్రతి రోజు అంగన్వాడి కేంద్రానికి వచ్చి భోజనం చేయాలని,పాలు గుడ్లు పొందాలని,ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేయించుకోవాలని సూచించడం. తో పాటు చిన్నారికి సర్పంచ్ మల్లేష్ గౌడ్ అన్న ప్రాసన చేస్తూ గర్భిణీ స్త్రీలకు మొదటి 1000 రోజుల ప్రాముఖ్యత కల్పించడం ముఖ్య ఉద్దేశమని,వారిచే ప్రతిజ్ఞ చేయడం జరిగింది, పోషణ ఆహారం పై తగు సూచనలు చేశారు.అనంతరం సర్పంచ్ మల్లేష్ గౌడ్ ని అంగన్వాడి టీచర్లు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునిందర్ అంగన్వాడి టీచర్లు సువర్ణ,భూ లక్ష్మి ,పుష్పలత,గంగా జమున ఎం.ఎల్. హెచ్.పి రక్షిత ఏఎన్ఎం సునీత ,ఆశ వర్కర్లు,లక్ష్మి,సుజాత,స్వప్న, గర్భిణీ స్త్రీలు,తల్లులు,పిల్లలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.అలాగే ఎండపల్లి మండల కేంద్రంలో అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ పక్షోత్సవంలో భాగంగా బుధవారం చిన్నారులకు సామూహిక అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. 6 నెలల వయసు లోపు చిన్నారులకు కేవలం తల్లి పాలు మాత్రమే ఇవ్వాలనీ, 6 నెలల వయసు దాటిన వారికి అదనపు ఆహారం, అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే బాలామృతం, బల వర్ధక ఆహారం ఇవ్వాల్సి ఉంటుందని అంగన్వాడీ టీచర్లు,సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఆండాళ్ ,అంగన్వాడి టీచర్లు భారతి,లక్ష్మి గర్భిణీ స్త్రీలు తల్లులు పిల్లలు గ్రామస్తులు పాల్గొన్నారు





# ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి పనితీరుకు విద్యాశాఖ ప్రశంసలు

**ఎండపల్లి, ఏప్రిల్ 15, ప్రజా జ్యోతి**



మండలంలోని గుల్లకోట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గా ఆదర్శవంతంగా పని చేస్తూ ఉత్తమ పనితీరు కనబరిచినందుకు బుధవారం రోజున తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ సంచాలకులు నవీన్ నికోలస్ అభినందించారు,జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల గుల్లకోట ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డిని రాష్ట్ర విద్యాశాఖ కార్యాలయానికి ఆహ్వానించి శాలువాతో ఘనంగా సన్మానించారు,పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రులను భాగస్వామ్యం చేయడం లో ప్రభావవంతంగా పనిచేసినందుకు గానుమండలంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పని చేస్తున్న చందూరీ రాజిరెడ్డి ఎంతో మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారి భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించడంతో పాటు పాఠశాల అభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు, పాఠశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ, బోధనలో ఉపాధ్యాయులకు తగు సలహాలు సూచనలు చేస్తూ విద్యార్థుల నైపుణ్యం, క్రమశిక్షణ, పట్ల చూపిన అంకితభావం అందరికీ ఆదర్శంగా నిలిచాయన్నారు.పాఠశాలలో విద్యా ప్రమాణాలను పెంచడంలో వారు చేసిన కృషి అమోఘమని పేర్కొన్నారు.ఇదేవిధంగా ముందు ముందు ఇంకా కృషి చేయాలని ప్రధానోపాధ్యాయులను రాష్ట్ర విద్యాశాఖ సంచాలకులు కోరారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వరంగల్ ప్రాంతీయ విద్యా సంచాలకులు సత్యనారాయణ రెడ్డి జగిత్యాల జిల్లా విద్యాశాఖ అధికారి కే రాము ఎండపల్లి మండల విద్యాధికారి సముద్రాల హరికృష్ణ గుల్లకోట గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేశం గౌడ్,గ్రామ పంచాయతీ పాలక వర్గం సభ్యులు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు లావణ్య ఉపాధ్యాయ బృందం రమాదేవి మాలతి ప్రశాంత్ నరేష్‌కుమార్ కృష్ణారెడ్డి శిరీష తల్లిదండ్రులు విద్యార్థులు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డిని అభినందించారు,కాగా పాఠశాల అభివృద్ధిలో అహర్నిశలు పాటుపడుతున్న ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డికి, విద్యాశాఖ తరపున ప్రశంసలు పొందడం పట్ల గ్రామస్తుల నుండి అభినందనలు వెలువెత్తుతున్నాయి

# మొక్కజొన్న కొనుగోలు చేపట్టకపోతే రోడ్డెక్కుతాం

- **కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు గోపాల్ రెడ్డి**

**కథలాపూర్, ఏప్రిల్ 15(ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు సందర్శించి ప్రభుత్వ నిర్లక్ష్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు ఎన్నాళ్లుగానో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వెంటనే కొనుగోళ్లు చేపట్టాలని కోరుతున్నప్పటికీ, ప్రభుత్వం ఆలస్యం చేస్తోందని జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు గోపాల్ రెడ్డి విమర్శించారు. మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోళ్లు సమయానికి జరగకపోవడంతో రైతులు దళారులకు తక్కువ ధరలకు మొక్కజొన్న విక్రయించాల్సి వచ్చిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ఎంఎస్పీ ధరకు కొనుగోలు చేయకపోవడంతో ఎకరాకు రూ.15 నుండి 20 వేలు రూపాయల వరకు రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో ప్రారంభించి రైతులకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో రైతులతో కలిసి రోడ్డెక్కి భారీ ఆందోళనలు చేపడతామని కిసాన్ మోర్చా నాయకులు హెచ్చరించారు. బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు మల్యాల మారుతి, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వరరావు, నాయకులు గాంధారి శ్రీనివాస్, ప్రసాద్, కాసోజు ప్రతాప్, మహేష్, తెడ్డుమహేష్, జీవన్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# రోడు భద్రతపై సేఫ్టీ కమిటీ వేసిన గొల్లపెల్లి ఎస్సై

**గొల్లపెల్లి ఏప్రిల్ 15 ప్రజాజ్యోతి**

జగిత్యాల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ధర్మపురి సీఐ ఏ. రామ్ నర్సింహారెడ్డి సూచనలతో గొల్లపల్లి మండలం చిలువకోడూరు గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో "ఎర్రివే అలివే " కార్యక్రమం నిర్వహించబడింది ఈ కార్యక్రమానికి గొల్లపల్లి ఎస్సై ఎం కృష్ణ సాగర్ రెడ్డి మరియు ఇతర అధికారులు హాజరయ్యారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ పలు సూచనలు తెలియజేశారు ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని మద్యం సేవించి వాహనం నడపరాదని సీట్ బెల్ట్ ధరించడం తప్పనిసరి అని అతివేగం నివారించాలని సూచించారు అదేవిధంగా మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు జాగ్రత్త పడాలని తెలిపారు ఈ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు గ్రామస్తులు మరియు అధికారులు కలిసి రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు అలాగే గ్రామంలో రోడ్ సేఫ్టీ కమిటీ ఏర్పాటు చేసి ఈ కమిటీలో సర్పంచ్‌తో పాటు వివిధ విభాగాల ఉద్యోగులు మహిళలను సభ్యులుగా నియమించారు కార్యక్రమం తరువాత చిలువకోడూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో సేఫ్ జోన్ స్కూల్ స్టిక్కర్లు అతికించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల హెచ్ఎం లక్ష్మీ భాయి ఉపాధ్యాయులు ఆశా వర్కర్లు కారోబార్ సభ్యులు పోలీస్ సిబ్బంది విద్యార్థులు మరియు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు



# బాల్యం బాగుంటే... భవిష్యత్తు బంగారుమయమే!

- **పోషణ పక్వాడతో ఆరోగ్యకర భవిష్యత్తు**

**కథలాపూర్, ఏప్రిల్ 15(ప్రజాజ్యోతి):**

మండలంలోని సిరికొండ అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ్ కార్యక్రమం ఐసిడిఎస్ సూపర్వైజర్ హైమది బెగం ఆధ్వర్యంలో నిర్వహించారు. మంగళవారం కార్యక్రమానికి సిడిపిఓ మణెమ్మ హాజరై పిల్లల అభివృద్ధి మైలురాళ్లను గుర్తించే డ్రైవ్ నిర్వహించి, వారి శారీరక, మానసిక ఎదుగుదలను పరిశీలించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ హైమది బెగం హాజరై, పోషకాహారం ప్రాముఖ్యతపై వివరించారు. చిన్నారుల ఎదుగుదలలో సరైన ఆహారం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం అవసరంపై అవగాహన కల్పించారు. ఐరన్, ప్రోటీన్, విటమిన్లు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. తల్లిపాలు పిల్లల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని వివరించారు.కార్యక్రమంలో భాగంగా పోషకాహార ప్రదర్శనలు, ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం, ఎం.ఎల్. హెచ్.పి, ఆశాలు, అంగన్వాడి టీచర్లు సోమలత, ప్రతిభ, సువర్ణ, సనంద, గ్రామ మహిళలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**ఎండపల్లి, ఏప్రిల్ 15, ప్రజా జ్యోతి**

రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జగిత్యాల డిఎస్పి రఘు చందర్ సూచనలతో ధర్మపురి సిఐ ఎ.రాం నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో 99 రోజుల ప్రజా పాలనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమం ద్వారా వాహనదారులకు భద్రత నియమాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రోడ్డు భద్రత నియమాలు పాటిద్దాం ప్రాణాలు కాపాడుదాం అని ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎ.రాం నర్సింహ రెడ్డి అన్నారు. బుధవారం రోజున ఎండపల్లి మండలంలోని రాజారాం పల్లి గ్రామంలో అక్షర పాఠశాలలో జరిగిన రోడ్డు ప్రమాదాల నివారణపై నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమంలో సిఐ ఎ.రాం నర్సింహ రెడ్డి ,పాల్గొని మాట్లాడుతూ ,హెల్మెట్ వినియోగం, సీటు బెల్టు ప్రాధాన్యత,డ్రైవింగ్ ,నియమాలను ప్రతి ఒక్కరు పాటిస్తేనే రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని వారు తెలిపారు మైనర్ పిల్లలు వాహన నడవవద్దని వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు జగత పడాలని ఈ నిర్ణయాన్ని ఉల్లంఘించిన వారిపై తగిన చర్యలు తీసుకుంటామనీ వారు తెలిపారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత పట్ల అవగాహన ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. అందరూ కలిసి రోడ్డు భద్రత నియమాలను ఖచ్చితంగా పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు, అదేవిధంగా ఒక రోడ్ సేఫ్టీ కమిటీ ఏర్పాటు చేయబడింది. ఈ కమిటీలో సర్పంచ్‌తో పాటు వివిధ విభాగాల ఉద్యోగులు, మహిళలు కూడా సభ్యులుగా ఉండేలా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హెల్మెట్ వాడకంపై విద్యార్థులు తల్లిదండ్రులకు ఉత్తరాలు రాసే పోటీ నిర్వహించి





అనంతరం మొదటి ముగ్గురీ విజేతలకు బహుమతులు అందజేశారు, ఈ కార్యక్రమంలో వెల్గటూర్ ఎస్సై పి ఉదయ్ కుమార్ ఏఎంవిఐ రియాజ్, పోలీస్ సిబ్బంది, యాజమాన్యం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు




## ఉపాధి పనులు పరిశీలించిన జిల్లా అదనపు డిఆర్డిఓ

**కొడిమ్యాల,ఏప్రిల్ 15,(ప్రజాజ్యోతి)**

మండలం పూడూరు గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను బుధవారం జిల్లా అదనపు డిఆర్డిఓ మదన్‌మోహన్ పరిశీలించారు. పనులు జరుగుతున్న ప్రదేశాలను సందర్శించిన ఆయన, పనుల నాణ్యత, కార్మికులకు కల్పిస్తున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పనులు నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో స్వరూప,ఏపీవో సతీష్, పంచాయతీ కార్యదర్శి నవీన్, సర్పంచ్ కడారి మల్లేశం, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**కథలాపూర్, ఏప్రిల్ 15(ప్రజాజ్యోతి):**

వారంతా ఒకే పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్చుకొని నేడు వేర్వేరు రంగాల్లో వేర్వేరు చోట్ల స్థిరపడ్డారు. ఒకే పాఠశాలలో కలిసిమెలసి చదువుకున్న విద్యార్థులు 29యేళ్ల తరువాత మంగళవారం మళ్లీ కలిశారు. గంభీపూర్‌లో 1996-97లో జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు ఎంతో ఆత్మీయంగా ఒకేచోట చేరి స్మృతులను పంచుకున్నారు. సుదీర్ఘ విరామం తరువాత కలుసుకోవడంతో అలనాటి మధురానుభూతులను గుర్తుచేసుకున్నారు. మంగళవారం తాండ్రియాలలో మామిడి చెట్ల నీడలో నిర్వహించిన ఈ సమావేశంలో పాత రోజుల జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ స్నేహబంధాలను మరింత బలపరిచారు. ఒకరినొకరు ఆప్యాయంగా కలుసుకుని ఆనందం వ్యక్తం చేస్తూ సమిష్టిగా విందును ఆస్వాదించారు.



## మృతుడి కుటుంబానికి కమలాకర్ రెడ్డి ఆర్థికసాయం

**కొడిమ్యాల,ఏప్రిల్ 15,(ప్రజాజ్యోతి):**

మండలం డబ్బుతిమ్మయపల్లి గ్రామానికి చెందిన ద్యాగెటి మల్లేశం ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడం జరిగింది. విషయం తెలుసుకున్న ఏలేటి కమలాకర్ రెడ్డి మృతుడి కుటుంబానికి రూ.10 వేల రూపాయల ఆర్థికసాయం చేశారు. ఈ కార్యక్రమంలో సురకంటి ముత్యం రెడ్డి,మధు, హరికృష్ణ, గంగయ్య, శ్రీనివాస్, నరేష్, శ్రీకర్ పాల్గొన్నారు.



## ఘనంగా పంచాయతీ కార్యదర్శుల సంఘం డైరీ ఆవిష్కరణ

**మేడిపల్లి ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి)**

మేడిపల్లి మండల కేంద్రంలో బుధవారం రోజున జగిత్యాల జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం 2026 నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మేడిపల్లి ఎం.పి.డి.ఓ గంగాధర్,భీమారం ఎం.పి.డి.ఓ నీరజ ముఖ్య అతిథులుగా హాజరై డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న పలువురు సర్పంచులు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు గ్రామ పంచాయతీలకు వెన్నెముక వంటి వారని కొనియాడారు.ప్రతి ఏటా కార్యదర్శుల సంఘం డైరీని ముద్రించడం అభినందనీయం. ఇందులో ఉండే సమాచారం పాలనపరమైన అంశాలలో మాకు, కార్యదర్శులకు ఎంతో మార్గదర్శకంగా ఉంటుంది. సర్పంచులు, కార్యదర్శులు,అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దగలమ అని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎం.పి.డి.ఓలు గంగాధర్, నీరజ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవడంలో కార్యదర్శుల సేవలు వెలకట్టలేనివని, ఈ డైరీ వారి విధులను మరింత క్రమబద్ధీకరించడానికి ఉపయోగపడుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ మేడిపల్లి ఉమ్మడి మండల జనరల్ సెక్రటరీ రవీందర్లు మాట్లాడుతూ డైరీ ఆవిష్కరణకు సహకరించిన అధికారులకు, సర్పంచులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు,సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.





## పూడూర్ లో పోషణ పక్షం సందడి

**కొడిమ్యాల,ఏప్రిల్ 15,(ప్రజాజ్యోతి):**

మండలం పూడూరు గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో బుధవారం పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా చిన్నారుల కోసం ప్రత్యేక పోషణ, ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేశారు. చిరుధాన్యాల ప్రదర్శన, పోషణ మేళా నిర్వహించి "జంక్ ఫుడ్ వద్దు - పోషకాహారం ముద్దు" అని తల్లులకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో సర్పంచ్ కడారి మల్లేశం, ఉప సర్పంచ్ సంతోష్ కుమార్, కార్యదర్శి నవీన్ కుమార్, ఐసీడీఎస్ ఏసీ అరవింద, సూపర్వైజర్ సుధారాణి, తల్లులు, చిన్నారులు, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.



# బుగ్గారం మండలంలో బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమం

**బుగ్గారం, ఏప్రిల్ 15 ( ప్రజాజ్యోతి ):**





బుగ్గారం మండలంలోని గంగాపూర్, వెల్గొండ గ్రామపంచాయతీల్లో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నివారణపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గంగాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ రాయిల్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారిక కోఆర్డినేటర్ కొండయ్య, చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ శ్రావణ్ గ్రామ ప్రజలు, పెద్దలకు బాల్యవివాహాల ప్రమాదాలపై వివరించారు. వెల్గొండ గ్రామంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండి చైల్డ్‌లైన్ 1098 అధికారి ఆరుట్ల రజిత పాల్గొని గ్రామ ప్రజలు, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాల్యవివాహాల నిరోధక చట్టం-2006 ప్రకారం 18 సంవత్సరాల లోపు బాలికలకు, 21 సంవత్సరాల లోపు బాలురకు వివాహం జరిపితే అది చట్టరీత్యా నేరమని, ఇందుకు రెండేళ్ల జైలు శిక్షతో పాటు లక్ష రూపాయల వరకు జరిమానా విధించబడుతుందని తెలిపారు. బాల్యవివాహాల వల్ల పిల్లల మానసిక, శారీరక ఎదుగుదల దెబ్బతింటుందని హెచ్చరించారు. అలాగే ప్రభుత్వం అందించే కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలు వర్తించవని స్పష్టం చేశారు. పిల్లల రక్షణకోసం గ్రామస్థాయిలో బాలలపరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. పోక్సో చట్టం-2012, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బాలబాలికలు మత్తు పదార్థాలకు, మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, పోలీస్ 100, ఎమర్జెన్సీ 112, మహిళల కోసం 181 సేవలను వినియోగించుకోవాలని కోరారు. తదనంతరం పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ సిబ్బంది పౌష్టికాహారం, గర్భిణీలు-బాలింతలు తీసుకోవాల్సిన ఆహారం, టీకాల ప్రాముఖ్యత, తల్లిపాల అవసరం గురించి వివరించారు. జంక్ ఫుడ్, ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనారోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు.అనంతరం బాల్యవివాహాల నిర్మూలన కోసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమాల్లో గంగాపూర్ సర్పంచ్ రాయిల్ల శ్రీనివాస్, వెల్గొండ సర్పంచ్ నీలం నందిని, సతీష్, పంచాయతీ కార్యదర్శులు నవ్యశ్రీ, సైలజా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# పీఎంశ్రీ పాఠశాలలో సంస్కృతుల సందడి

**కథలాపూర్,ఏప్రిల్ 15(ప్రజాజ్యోతి):**

"ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" వేడుకల్లో భాగంగా పీఎంశ్రీ ఎంపీపీఎస్ పోతారం పాఠశాలలో విద్యార్థులు హర్యానా-తెలంగాణ సంస్కృతులను ప్రతిబింబించే నృత్యాలు, వేషధారణలు, ఆహార ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. భిన్నత్వంలో ఏకత్వం భావనను పెంపొందించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించగా, అధికారులు అభినందించారు. ఎంఈఓ లోకిని శ్రీనివాస్, సర్పంచ్ స్వప్న జలంధర్ తదితరులు పాల్గొని పిల్లల ప్రతిభను కొనియాడారు. విద్యార్థులకు బహుమతులు అందజేయగా, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# మేడిపల్లిలో పోషణ పక్వాడ్ కార్యక్రమం.

**మేడిపల్లి ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి)**

జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలకేంద్రంలోని రైతు వేదికలో బుధవారం రోజు పోషణ పక్వాడ కార్యక్రమం మేడిపల్లి గ్రామ సర్పంచ్ మకిలి దాసు అధ్యక్షతన నిర్వహించారు. ఐసిడిఎస్ సిడిపిఓ మమత ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాల పరిధిలో 8వ పోషణ పక్వాడ కార్యక్రమం. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మకిలి దాసు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీమంతం, అన్న ప్రసన్న కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ మమత మాట్లాడుతూ 2018లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోషణ పక్వాడ కార్యక్రమం భారతదేశ జనాభా ఆరోగ్యమే లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మునీందర్, ఆర్ ఐ ప్రవీణ్, ఐకెపిసిసి శ్రీనివాస్, వివో ఏ భార్గవి, అంగన్వాడి సూపర్వైజర్ లు షైనీ, భాగ్యలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు ధనలక్ష్మి, శారద, నర్మద, స్వప్న, గీతారాణి, బాలింతలు, మహిళలు, పిల్లలు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఉచిత వీల్‌చైర్ల పంపిణీ

**కొడిమ్యాల, ఏప్రిల్ 15,(ప్రజాజ్యోతి):**

మండలం పూడూరు గ్రామంలో పీపుల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉచితంగా వీల్‌చైర్లను పంపిణీ చేశారు. జిల్లా కవెనెంట్ అధ్యక్షుడు ఈదురు శ్రీనివాస్, ఉమెన్స్ జిల్లా అధ్యక్షురాలు ఈదురి వనిత ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమానికి ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో అవసరమని తెలిపారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కదారి మల్లేశం, మాజీ ఉప సర్పంచ్ బండ లింగారెడ్డి, వార్డు సభ్యులు ప్రసన్నకుమార్, షాదుల్లా తదితరులు పాల్గొన్నారు.




### పోచమ్మ ఆలయ దారికి భూమి కొనుగోలు చేసిన పిఎస్ ఆర్

**ఎండపల్లి, ఏప్రిల్ 15 ప్రజా జ్యోతి**

మండలంలోని పాత గూడూర్ గ్రామానికి చెందిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలకు ఇచ్చిన మాట నిమిత్తం, పోచమ్మ ఆలయానికి దారి ఏర్పాటు కోసం గ్రామ ప్రజలకు ఇచ్చిన మాట కోసం, భూ యజమాని సుంకిశాల శ్రీనివాస్ రావు కు 18 లక్షల రూపాయలు చెక్కు అందజేసి, గ్రామస్తులకు అండగా నిలిచి పోచమ్మ ఆలయానికి దారి చూపారు, కాగా గ్రామస్తుల కోరిక మేరకు పోచమ్మ ఆలయానికి వెళ్లే దారి కొరకు 18 లక్షల డబ్బులు చెల్లించి గ్రామస్తులకు దారి చూపి ఆ దేవుని భాగ్యం కలిగించినందుకు, పిఎస్ఆర్ పొనుగోటి శ్రీనివాసరావు మా చిరకాల కోరిక నెరవేర్చారని, ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొంగల జగదీశ్వర్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు



# డిప్రెషన్‌తో యువకుడు ఆత్మహత్య...

- **మూడు ఏళ్ల అనారోగ్యం... చివరకు విషాదం**

**రాయికల్ ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి)**

రాయికల్ మండలం కట్కాపూర్ గ్రామంలో విషాద ఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన కానుగంటి నాగరాజు (27),గత మూడు సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నాడు. అయితే ఆరోగ్యం మెరుగుపడకపోవడంతో తీవ్ర నిరాశకు లోనై డిప్రెషన్‌కు గురైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇటీవల కాలంలో మద్యానికి బానిసై తరచూ ఆత్మహత్య చేసుకుంటానని పలుమార్లు చెప్పిన నాగరాజు, అదే క్రమంలో ఈ నెల 13 న రాత్రి సుమారు 9:30 గంటల సమయంలో తన ఇంటి పైకప్పు (బంగ్లా) పైకి ఎక్కి కిందికి దూకాడు.ఈ ఘటనలో అతనికి తల వెనుక భాగంలో తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందినాడు.ఈ ఘటనపై మృతుడి కుటుంబ సభ్యురాలు కానుగంటి గంగవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఏఎస్ఐ సైఫుద్దీన్ తెలిపారు.గ్రామంలో ఈ ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది.

# ఆటో యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**బుగ్గారం ఏప్రిల్ 15( ప్రజాజ్యోతి ):**

బుగ్గారం మండల కేంద్రం లోని శ్రీ ముత్యాల పోచమ్మ-నల్ల పోచమ్మ ఆటో యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కప్పల లచ్చయ్య, ఉపాధ్యక్షుడిగా మసర్తి మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా పోగుల తిరుపతి ఎన్నికయ్యారు. సలహాదారులుగా బొద్దుల శివకుమార్, కేతి రాజన్న, రైటర్ లుగా నక్క చంద్రమౌళి, బి. పోషన్నలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. యూనియన్ అభివృద్ధికి కృషి చేస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు ఎన్. తిరుపతి, చుక్క శంకరయ్య, కప్పల రెడ్డి, పి. రెడ్డి, పి.రాజన్న, చుక్క కొమురయ్య, రెబ్బ ప్రశాంత్, పి.రాజు, నక్క భీమయ్య, టీ. నారాయణ, సుంకం గంగారెడ్డి, ఎం. పోషమల్లు తదితరులు పాల్గొన్నారు.





## జగిత్యాలలో బ్రాహ్మణ సేవా సంఘం 'ఆత్మీయ సన్మానం'

**బీర్ పూర్, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి):** జగిత్యాల పట్టణంలోని బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల వివిధ పదవులకు నూతనంగా ఎన్నికైన ప్రముఖులను సంఘం ప్రతినిధులు శాలువాలులతో గౌరవించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడిగా ఎన్నికైన ధర్మపురి వాస్తవ్యులు సంగనభట్ల దినేష్, తుంగుర్ సర్పంచ్ అర్షకోట రాజగోపాల్ రావు, మరియు పొలాస పౌలస్తీశ్వర క్షేత్ర దేవాలయ అధ్యక్షుడిగా ఎన్నికైన మర్రిపల్లి కొండలరావును ఈ సందర్భంగా బ్రాహ్మణ సంఘం నేతలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మొత్కూరి రామన్న, జిల్లా అధ్యక్షులు మోతే ఉమాకాంత్ శర్మ పాల్గొని మాట్లాడుతూ.. పదవులు పొందిన వారు సమాజ సేవలో ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు సిరిసిల్ల రాజేందర్ శర్మ, గోపాల కృష్ణ శర్మ, నమలికొండ చంద్రశేఖర్ శర్మ, మేడిపల్లి శ్రీనివాస్ శర్మ, మెట్ట హరి, కిరణ్, కొత్తపల్లి శ్రీనివాస్, సముద్రాల వేణుగోపాల్, సిరిసిల్ల ఉమా శంకర్, వేణుగోపాల్, శ్రీధర్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ...


- **రేవంత్ రెడ్డి కోటరీ లో బ్యాండ్ మేళం బ్యాచ్..**
- **మాజీ మంత్రి జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు...**




**జగిత్యాలప్రతినిధి, ఏప్రిల్15(ప్రజాజ్యోతి).** రాష్ట్ర రాజకీయాల్లో సీనియర్ నేత, మాజీ మంత్రి టీ. జీవన్ రెడ్డి మరోసారిగా గళమెత్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై తీవ్ర అసంతృప్తితో ఉన్న ఆయన, కాంగ్రెస్ పార్టీ అంతర్గత వ్యవహారాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ క్యారెక్టర్ మారిపోయిందని, అది ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ"లా తయారైందని ఆయన విమర్శించారు. సాధారణంగా పార్టీ సూచనల మేరకు ప్రభుత్వం నడవాలి, కానీ ప్రస్తుత పరిస్థితుల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెప్పినట్లు పార్టీ నడుస్తోందని జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డిపై పార్టీకి పట్టు లేకుండా పోయిందని ఆయన అన్నారు. ప్రైవేట్ కంపెనీలా మారిన ఈ వ్యవస్థలో తాను కేవలం ఒక 'బ్యాండ్ వాగన్' లా కొనసాగలేనని స్పష్టం చేశారు.నీ దగ్గర పడిగాపులు కాయాల్సిన అవసరం నాకు లేదు!అని రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు జీవన్ రెడ్డి ధీటుగా సమాధానం ఇచ్చారు. "పదవులు ఎప్పటికీ శాశ్వతం కావు. పదవులే కావాలనుకుంటే నీ దగ్గర పడిగాపులు కాసేవాడిని. నేను చూడని పదవులు లేవు, నువ్వేం చూశావో నాకు తెలియదు."అంటూ ముఖ్యమంత్రిపై వ్యక్తిగత స్థాయిలో విమర్శలు గుప్పించారు. కెసిఆర్ నన్ను అన్నగా పిలుస్తాడని,గతంలో మా మధ్య రాజకీయ విమర్శలే,తప్ప వ్యక్తిగత దూషణలు చేయలేదని ఈ సందర్భంగా జీవన్ రెడ్డి అన్నారు.

# తుంగూర్‌లో ఆధ్యాత్మిక చైతన్యం.. ఘనంగా 'హిందూ సమ్మేళనం'







**బీర్ పూర్, ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి):** జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం తుంగూర్ గ్రామంలో బుధవారం నిర్వహించిన "హిందూ సమ్మేళనం" కన్నుల పండువగా సాగింది. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్.ఎస్.ఎస్) ఆధ్వర్యంలో స్థానిక ఆర్.ఆర్. ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమం హిందూ సమాజ ఐక్యతకు వేదికగా నిలిచింది. మండలంలోని వివిధ గ్రామాల నుండి వేలాదిగా తరలివచ్చిన భక్తులు, హిందూ బంధువులతో ప్రాంగణమంతా కాషాయమయమై ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

**ధర్మమే మన జీవన మార్గం: డాక్టర్ శిల్పా దీదీ**

ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ శిల్పా దీదీ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. హిందూ ధర్మం అనేది కేవలం ఒక మతం కాదని, అది ఉన్నతమైన జీవన విధానమని అన్నారు. మన సంస్కృతీ సంప్రదాయాలు ప్రపంచానికే మార్గదర్శకాలని, ఆధ్యాత్మికత ద్వారానే మానసిక ప్రశాంతత, సామాజిక ఐక్యత సాధ్యమవుతుందని ఆమె పిలుపునిచ్చారు.

**దేశ భద్రత హిందూ సమాజం చేతుల్లోనే: పెడబల్లి దేవేందర్**

ప్రధాన వక్తగా హాజరైన అఖిల భారత హిందూ జాగరణ మంచ్ సంఘటన మంత్రి పెడబల్లి దేవేందర్ తన ధార్మిక ప్రసంగంతో కార్యకర్తలలో ఉత్తేజం నింపారు. దేశాభివృద్ధి కోసం హిందువులందరూ కులమతాలకు అతీతంగా ఏకతాటిపైకి రావాలని కోరారు. హిందూ సమాజం ఎంత పటిష్టంగా ఉంటే దేశం అంత సురక్షితంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. హనుమాన్ చాలీసా పారాయణం వల్ల వ్యక్తిలో ధైర్యం, క్రమశిక్షణ వంటి గుణాలు పెంపొందుతాయని వివరించారు.

**విజయవంతమైన సమ్మేళనం**

రానున్న రోజుల్లో ప్రపంచమంతా భారతీయ ధర్మం వైపు చూస్తుందని వక్తలు ధీమా వ్యక్తం చేశారు. ఆర్.ఎస్.ఎస్ కార్యకర్తల పకడ్బందీ ఏర్పాట్లు, ప్రజల భాగస్వామ్యంతో ఈ సమ్మేళనం విజయవంతమైంది. ఐక్యమత్యమే మహాబలమని, ఇలాంటి కార్యక్రమాలు గ్రామీణ స్థాయిలో మరింత చైతన్యాన్ని నింపుతాయని నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేశారు.

### భూ సమస్యల పరిష్కారానికి వేగం పెంచండి

## అదనపు కలెక్టర్ బి.ఎస్.లత

- **రాయికల్ తహసీల్దార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ**

**రాయికల్ ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)** భూ భారతి దరఖాస్తులను ఆలస్యం లేకుండా వెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్.లత అధికారులను ఆదేశించారు. బుధవారం జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భూ భారతి పెండింగ్ అంశాలు, ఓటరు జాబితా సవరణలు, సాధాబైనామ కేసులపై సమీక్ష నిర్వహించారు. భూ సమస్యల పరిష్కారానికి సంబంధించి వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మీసేవ ద్వారా జారీ చేసే సర్టిఫికెట్లు ఎటువంటి పెండింగ్ లేకుండా సమయానికి ప్రజలకు అందేలా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు. జనగణన2027 తొలి విడతలో భాగంగా ఇంటింటి గణన ప్రక్రియను అధికారులు, సిబ్బంది సమన్వయంతో కచ్చితంగా నిర్వహించాలని తెలిపారు. ఈ ప్రక్రియ కోసం ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లను నియమించనున్నట్లు పేర్కొన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా గణన పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. అధికారులు సమయపాలన పాటిస్తూ క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి నివేదికలను నిర్దిష్ట సమయానికి సమర్పించాలని సూచించారు.ఈ తనిఖీలో రాయికల్ తహసీల్దార్ నాగార్జునతో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.






## విద్యార్థుల్లో రోడ్డు భద్రతపై చైతన్యం

**బుగ్గారం, ఏప్రిల్ 15( ప్రజాజ్యోతి ):** రోడ్డు ప్రమాదాల నివారణకు విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించే ఉద్దేశంతో బుగ్గారం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో 'అరైవ్ అలైవ్' కార్యక్రమం భాగంగా బుగ్గారం గ్రామంలోని శ్రీ గ్లోబల్ హై స్కూల్‌లో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్ఐ జి. సతీష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతను వివరించిన పోలీసులు, హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ వినియోగం, మిత వేగం పాటించడం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలు నివారించడంలో ప్రతి ఒక్కరి బాధ్యత కీలకమని సూచించారు. విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు వ్యాసరచన, లేఖారచన పోటీలు నిర్వహించగా, ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# రాజన్న ఆలయం వద్ద 150 మంది అన్నార్తులకు భక్తులకు అన్నదానంతో పాటు స్వీట్ల పంపిణీ మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

**వేములవాడ,ఏప్రిల్,15:ప్రజాజ్యోతి**

ట్రస్టు ఆధ్వర్యంలో దాతలు అందిస్తున్న సహకారంతో 1821 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున రాజన్న ఆలయం వద్ద 150 మంది పేదలకు అన్నార్తులకు మరియు భక్తులకు అన్నదానంతో పాటు స్వీట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్న దాతలుగా పెళ్ళిరోజు సందర్భంగా విశ్వనాథుల శ్రీనివాస్ త్రివేణి దంపతులు, చిరంజీవి పశికంటి యువాన్ష్ పుట్టినరోజు సందర్భంగా పశికంటి రమేష్ బాబు సరస్వతి దంపతులు పశికంటి శశిప్రీతం స్వాతి దంపతులు శాశ్వత దాతలుగా డాక్టర్ జువ్వాడి వెంకటేశ్వర రావు స్నేహలత దంపతులు ప్రతాప స్వప్న సంపత్ దంపతులు నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు రామడుగు శ్రీలత కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్చంద్ర దంపతులు శిరీష సాయిచంద్ర దంపతులు శర్వాణి రవిచంద్ర దంపతులు హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు




శ్రీహర్ష, సాయి కృష్ణ ఉన్నారని మీయొక్క పుట్టిన రోజు పెళ్ళిరోజు మరియు ఇతరత్ర కార్య క్రమాలకు పేదలకు అన్నార్తులకు ఒక్కపూట భోజనం అందించడానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను గాని 9246939388 నంబరుకు సంప్ర దించాలని, ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మహమ్మద్ అబ్దుల్ రఫీక్ సగ్గు రాహూల్ పసుల శ్రీధర్ మధు కవిత మఠం శివకుమార్ గంప గోపాల్ రాచకొండ నందయ్య తదితరులు పాల్గొన్నారు

# పేద ప్రజలకు సేవలందించడమే ఆలయ ఫౌండేషన్ లక్ష్యం

**తిమ్మాపూర్ ఏప్రిల్ 15 ( ప్రజాజ్యోతి )**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఫౌండేషన్ సభ్యులు తీట్ల రమేష్ మాట్లాడుతూ పేద ప్రజలకు అవసరమైన విద్య, వైద్య సదుపాయాలకు సంబందించిన సేవలందించడమే ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి మార్గదర్శనం లో నడుస్తున్న ఆలయ ఫౌండేషన్ లక్ష్యమని ఉమ్మడి కరీంనగర్ జిల్లా సభ్యులు తీట్ల రమేష్ బాబు పేర్కొన్నారు.తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామానికి చెందిన నక్క మొండయ్య భార్య లక్ష్మి కి గతంలో అనారోగ్యం వల్ల శస్త్ర చికిత్స ద్వారా మోకాలు పై వరకు తొలగించారు. ఆలయ ఫౌండేషన్ సిఈఓ కీర్తి నాగార్జున ద్వారా హైదరాబాద్ కు వెళ్లిన లక్ష్మికి ఇటీవల కృత్రిమ కాలు అమర్చడం జరిగింది.బుధవారం మొగిలిపాలెం వచ్చిన సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కంటి పరీక్షలు,శస్త్ర చికిత్సల కోసం నరహరి బసంత్ నగర్ లో పెద్ద ఆసుపత్రి కట్టించినట్లు తెలిపారు. ఉన్నత చదువులతో పాటుగా ఉపాధి కల్పన లో పెద్ద, పెద్ద కార్పొరేటు కంపెనీ ల ద్వారా ఉద్యోగ అవకాశాలకోసం క్యాంప్ లు కూడా ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.కృత్రిమ కాలు అమర్చడం కోసంభాధితుల పక్షాన ఫౌండేషన్ ను సంప్రదించిన మాజీ వైస్ ఎంపిపి తుమ్మనపల్లి శ్రీనివాసరావ్,న్యాయవాది బీజేపీ మాజీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి లకు ధన్యవాదములు తెలిపారు. సర్పంచ్ తాట్ల తిరుపతి,కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి,వార్డు సభ్యులు చెన్నబోయిన రవి,పాశం రాఘవరెడ్డి, ఎల్కపల్లి స్వామి,జక్కుల శ్రీనివాస్,జనార్ధన్ రావు,రవికుమార్, వరుణ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.





# గిన్నాళ్లకు పరిష్కారం చూపిన అధికారులు :మంత్రి చోరువతో

**గొల్లపెల్లి ఏప్రిల్ 15 ప్రజాజ్యోతి**

గొల్లపెల్లి మండలం శ్రీరాములపల్లె గ్రామం లోని ఉరి మధ్యలోనుండి వెళ్తున్న ఎస్సారెస్పీ ఖిన్నాల్లో పేరుకుపోతున్న చెత్త కారణంగా స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఖిన్నాల పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న కుటుంబాలు చెత్త దుర్వాసన, దోమలు, ఈగలు పెరగడం వల్ల అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు స్థానికుల సమాచారం ప్రకారం చెత్తను సరైన విధంగా తొలగించకపోవడం వల్ల నీరు కలుషితం అవుతూ, చర్మ వ్యాధులు, జ్వరాలు, డెంగ్యూ వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం పెరిగిందని అంటున్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు ఎక్కువగా ప్రభావితమవుతున్నారని తెలిపారు. ప్రజలు సంబంధిత అధికారులు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని కోరారు వెంటనే చెత్తను తొలగించి, ఖిన్నాలను శుభ్రపరిచి, చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు రాకుండా శాశ్వత ప్రణాళిక రూపొందించాలని ప్రజలు కోరుతున్నారు వారం రోజుల క్రితం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గ్రామానికి వస్తుండు అన్న సమసరా మేరకు గ్రామ ప్రజలు వారి దృష్టికి తీసుకవేలాగా మంత్రి వెంటన్నే ఎస్సారెస్పీ సంబంధించిన అధికారులకు ఫోన్లో మాట్లాడగా వారు సానుకూలంగా స్పందించి వెంటనే పనులకు శ్రీకారం చుట్టారు ఈ కార్యక్రమం లో ఈ ఈ ఖాన్ ఆఫ్జాల్ డి ఈ వందన ఏ ఈ ప్రదిఫ్ వారి సిబ్బంది మరియు నాయకులు మార్కెట్ వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి గడ్డం తిరుపతిరెడ్డి లంబ లక్ష్మణ్ మరియు తదితరులు పాల్గొన్నారు



# ఖాతాదారుడి కుటుంబానికి గాయత్రి బ్యాంకు అండ

- **ప్రమాద భీమా ద్వారా 1 లక్ష చెక్కు అందజేత**

**రాయికల్ ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి)**

రాయికల్‌లోని గాయత్రి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు శాఖ ఖాతాదారుడు కండ్లపెల్లి సాయిరాజ్ ప్రమాదవశాత్తు మరణించడంతో, గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతా పై ఉన్న ప్రమాద భీమా సౌకర్యం ద్వారా నామినీ అయిన అతని తల్లి కండ్లపెల్లి లక్ష్మికి రూ.1 లక్షల చెక్కును బుధవారం రాయికల్ తహసిల్దార్ నాగార్జున చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ ఎస్. మధు, సీనియర్ ఆఫీసర్ జి. రాము, జూనియర్ ఆఫీసర్ ఎమ్.ఏ. ఆసీఫుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ నాగార్జున మాట్లాడుతూ, మధ్యతరగతి వ్యాపారులు మరియు ఉద్యోగ వర్గ ప్రజలకు గాయత్రి బ్యాంకు అందిస్తున్న రుణ సౌకర్యాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. తక్కువ చార్జీలతో ప్రమాద భీమా కల్పిస్తూ, ఖాతాదారుల కుటుంబాలకు అండగా నిలుస్తోందని చెప్పారు. అదేవిధంగా 24 గంటల ఏటీఎం సేవల ద్వారా మెట్‌పల్లి మరియు పరిసర ప్రాంత ప్రజల నగదు అవసరాలను తీర్చుతున్నట్లు వివరించారు.అనంతరం బ్రాంచి మేనేజర్ ఎస్. మధు మాట్లాడుతూ, మైక్రో ఏటీఎం, ఏఈపిఎస్ సేవల ద్వారా వినియోగదారులకు సులభంగా చెల్లింపులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కేవైసీ ద్వారా ఖాతాలను ప్రారంభించే సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పారు. కేవలం 0.90 శాతం వార్షిక వడ్డీతో బంగారు ఆభరణాలపై గ్రాముకు గరిష్టంగా రూ.8,600 వరకు రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. రైతులకు వ్యవసాయ రుణాలు, వ్యాపారస్తులకు వ్యాపార వృద్ధి రుణాలు కూడా అందిస్తున్నామని పేర్కొన్నారు.అదేవిధంగా కిసాన్ వికాస్ పత్రాలు, పోస్టాఫీస్ డిపాజిట్లపై కూడా తక్కువ వడ్డీతో రుణ సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పారు. కస్టమర్ సర్వీస్ పాయింట్లు ద్వారా బ్యాంకింగ్ సేవలను ప్రజల చెంతకు తీసుకువెళ్తున్నామని, సేవింగ్ ఖాతాల ప్రారంభానికి అవసరమైన ఫోటోలు, జిరాక్స్‌లు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. వినియోగదారులు ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ దాసరి పద్మయ్య, రామకృష్ణ, గన్నవరం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళపై అత్యాచారం... కేసు నమోదు

**కొడిమ్యాల, ఏప్రిల్ 15,(ప్రజాజ్యోతి):**

మండలంలోని తుర్కాశినగర్ గ్రామానికి చెందిన ఓ మహిళపై అదే గ్రామానికి చెందిన షేక్ గోరేమియా అనే వ్యక్తి పలుమార్లు అత్యాచారం చేశారని, బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సందీప్ తెలిపారు.





## ఎల్లారెడ్డిపేట డిప్యూటీ తాసిల్దార్ గా వేణు బాధ్యతలు స్వీకరణ.....

**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి )**

ఎల్లారెడ్డిపేట మండలం కేంద్రంలో మంగళవారం మండల డిప్యూటీ తాసిల్దారుగా వేణు పదవి బాధ్యతలు స్వీకరించారు .సిరిసిల్ల కలెక్టరేట్ నుంచి బదిలీపై వచ్చారు. ఇక్కడ డిప్యూటీ తాసిల్దార్ తంగళ్ళపల్లి కి బదిలీపై వెళ్లారు .కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మర్రి శ్రీనివాస్ రెడ్డి తిమ్మాపూర్ సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ బుగ్గ కృష్ణమూర్తి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతనముగా ఎన్నికైన కార్పొరేటర్లు కౌన్సిల్లర్లు సన్మానించిన రాష్ట్ర మున్నూరుకాపు అధ్యక్షులు కొండా దేవయ్య.

**వేములవాడ,ఏప్రిల్,15:ప్రజాజ్యోతి**

వేములవాడ పట్టణం లోని మున్నూరు కాపు సత్రములో బుధవారం రోజున మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య ఆధ్వర్యంలో నూతనముగా ఎన్నికైన కరీంనగర్ కార్పొరేషన్ లోగెలుపొందినమున్నూరు కాపుకార్పొరేటర్లు సిరిసిల్ల మున్సిపల్ లో గెలుపొందిన మున్నూరు కాపు కౌన్సిలర్లుకు మున్నూరు కాపు సత్రంలో రాష్ట్ర మున్నూరు కా పు అధ్యక్షులు కొండా దేవయ్య మరియు రాజన్న సిరిసిల్ల జిల్లా మున్నూరుకాపు జిల్లాఅధ్యక్షుడు బొప్ప దేవయ్య గెలుపొందిన సభ్యులకు మరియు జిల్లాకార్య వర్గము కు సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు జాతీయ నాయకులు చిలుక రమేశ్ వేములవాడ మున్నూరుకాపు పట్టణ అధ్య క్షులు కోయినేని బాలయ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కూరగాయల కొమురయ్య సత్రం ట్రస్ట్ ఉపాధ్య క్షులు వరాల దేవయ్య మెంబెర్స్ మారం కుమార్ నర్సయ్య సోమి నేని మహేశ్, జిల్లా ఉపాధ్యక్షులు నామాల పోచెట్టి, ప్రచారకార్యదర్శి బండారు బాలిరెడ్డి కోశాధికారి త దుకాల దేవరాజు తదితరులు పాలుగోన్నారు



## ప్రతిభ కనబర్చిన కేజీబీవీ విద్యార్థులకు జిల్లా కలెక్టర్ అభినందన




**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఏప్రిల్ -15 (ప్రజాజ్యోతి)**

ఇంటర్మీడియట్ పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) విద్యార్థులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ బుధవారం అభినందించారు. ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం ఫలితాలు విడుదల కాగా, జిల్లాలోని ప్రథమ సంవత్సరంలో సిరిసిల్ల కేజీబీవీ బీపీసీలో కీర్తన 436/440, మర్రిపల్లి కేజీబీవీ ఎంపీసీలో బీ మమత 466/470, రుద్రంగి కేజీబీవీ ఎంపీసీలో జీ మమత 466/470 మార్కులు సాధించారు. తంగళ్లపల్లి కేజీబీవీ ఎంపీ హెచ్ డబ్ల్యూలో ఎల్ శృతికి490 /500, వేములవాడ కేజీబీవీ ఏఐఎంఎల్ లో అక్షిత 486/500, మర్రిపల్లి కేజీబీవీలో జీ శ్యామల ఎంపీసీలో 984/1000 మార్కులు సాధించిన సందర్భంగా ఆ విద్యార్థులు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ ను కలువగా, వారిని అభినందించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు నిర్ణయించుకొని పట్టుదలతో కృషి చేస్తే విజయాన్ని సాధించడం సాధ్యమవుతుందని ఆమె సూచించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, జీసీడీఓ పద్మజ, స్పెషల్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.



## ఆటో యూనియన్ చే చలివేంద్రం ప్రారంభం....

- **సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్ర చారి**

**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి)**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోలో బస్సు ప్రయాణ ప్రణాంగా ఆవరణలో ఆటో యూనియన్ వారి సౌజన్యం చే బుధవారం చలివేంద్రాన్ని సిరిసిల్ల డి.ఎస్.పి నాగేంద్ర చారి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట సిఐ వెంకటేష్ ,ఎస్ఐ రాహుల్ రెడ్డి, ఎల్లారెడ్డిపేట ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షుడు కట్టెల బాలయ్య ,కొత్తపెల్లి బాలరాజు, ఉపాధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ , ప్రవీణ్ గన్నగోని అంజయ్య, తుపాకుల ప్రవీణ్ ,బసపురం బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.



## అంబాల సదానందంకు 'దళిత రత్న' అవార్డు

- **ఉద్యమకారునికి అరుదైన గౌరవం**

**జమ్మికుంట,ఏప్రిల్15 ( ప్రజాజ్యోతి ):**

జమ్మికుంట మండలం తనుగుల గ్రామానికి చెందిన ఉద్యమకారుడు అంబాల సదానందంకు అరుదైన గౌరవం దక్కింది. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో "ధూమ్ ధామ్" వంటి సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా చురుకుగా పాల్గొని, బోనమెత్తుకొని ప్రజల్లో చైతన్యం నింపిన సదానందం తనదైన ముద్ర వేశారు. ఉద్యమంలో అనేక వేదికలపై వందలాది కార్యక్రమాల్లో పాల్గొని కీలక పాత్ర పోషించారు. రాష్ట్ర ఏర్పాటుకు అనంతరం ఇన్నాళ్లకు ఆయన సేవలకు గుర్తింపుగా మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ఆడిటోరియంలో 'దళిత రత్న' అవార్డును ప్రదానం చేశారు. ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షుడు బైరి వెంకటేష్ చేతుల మీదుగా ఈ పురస్కారం అందించారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ, తనకు ఈ అవార్డు రావడం ఆనందంగా ఉందని, కార్యక్రమం నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వం, ఉత్సవ కమిటీ చైర్మన్ మరియు ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌తో పాటు సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత రాష్ట్ర నాయకులు బత్తుల పాండు, సామాజిక కార్యకర్తలు అంబాల రజనీకాంత్, జక్కే రాజేష్, అనిల్ సందీప్, అంబేద్కర్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## లింగ నిర్ధారణ పరీక్షలు నేరం... కఠిన చర్యలు తప్పవు

**జమ్మికుంట, ఏప్రిల్15 ( ప్రజాజ్యోతి ):**

నిబంధనలకు విరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని హుజురాబాద్ డివిజన్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ ఓ డాక్టర్ శ్రావణ్ కుమార్ హెచ్చరించారు. జమ్మికుంట పట్టణంలోని మెగా డయాగ్నస్ సెంటర్ మరియు లోటస్ డయాగ్నిస్ సెంటర్‌లను అధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ ఓ డాక్టర్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.. సెంటర్ నిర్వాహకులకు పీసీపీఎన్‌డీటీ చట్టం గర్భధారణకు ముందు, ప్రసవపూర్వ నిర్ధారణ పద్ధతులు - లింగ ఎంపిక నిషేధం చట్టం, 1994 ను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. తనిఖీలలో భాగంగా అన్ని రికార్డులను తప్పనిసరిగా ఫారం-ఎఫ్‌లో నమోదు చేయాలని, ఒకవేళ నమోదు చేయకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్లయితే పీసీపీఎన్‌డీటీ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.డయాగ్నస్టిక్ సెంటర్‌కు వచ్చే రోగులకు సరైన సౌకర్యాలు కల్పించాలని, ఎటువంటి ఇబ్బందులకు గురి చేయకూడదని, ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించకుండా సెంటర్లను నిర్వహించాలని సూచించారు..ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సదానందం, సూపర్వైజర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్త్ నోటిఫికేషన్ విడుదల

**గంభీరావుపేట ఏప్రిల్ 15 (ప్రజా జ్యోతి):**

గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 202627 విద్యా సంవత్సరంలో సీట్ల భర్తీకి డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) నోటిఫికేషన్ విడుదలైంది. ఏప్రిల్ 15వ తేదీ నుంచి మే 7వ తేదీ వరకు తొలి విడతలో సీట్ల భర్తీ ప్ర క్రియ కొనసాగుతుందని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వి.వి జయలక్ష్మి, దోస్త్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం ప్రభాకర్ బుధవారం తెలిపారు. విద్యార్థులు రూ.200 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. మూడు దశల్లో సీట్ల కేటాయింపు ఉంటుందని, సీట్లు పొందిన విద్యార్థులు ఆయా కాలేజీల్లో జూన్ 20 నుంచి 27వ తేదీ మధ్యలో అడ్మిషన్ తీసుకోవాలన్నారు.

**ముఖ్యమైన తేదీలు ఇలా..**

మొదటి విడతలో ఏప్రిల్ 30వ తేదీ నుంచి మే 8వ తేదీ వరకు వెబ్ ఆప్షన్ పెట్టు కోవాలి. మే 14వ తేదీన తొలి దశ సీట్ల కేటాయింపు ఉంటుంది. రెండో దశలో మే 15వ తేదీ నుంచి మే 26వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు పెట్టుకోవాలి. మే 30వ తేదీ సీట్ల కేటాయింపు ఉంటుంది.మూడో విడతలో మే 31వ తేదీ నుంచి జూన్ 16వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు పెట్టుకోవాలి. జూన్ 20వ తేదీన సీట్ల కేటాయింపు ఉంటుంది. మన కళాశాలలో BA 120 సీట్లు, ఫిజికల్ సైన్స్ 60 సీట్లు, లైఫ్ సైన్స్ 60 సీట్లు బీకాం సీఏ 120 సీట్లు, బి.ఎఫ్. ఎస్.ఐ.60 సీట్లు ఉన్నాయని తెలిపారు. కళాశాలలో అడ్మిషన్ నమోదు కొరకు,1. ఆధార్ తో లింకు ఉన్న ఫోన్ నెంబర్.2. ఎస్ ఎస్ సి మెమో జిరాక్స్3. ఇంటర్మీడియట్ మెమో జిరాక్స్.4. ఆధార ధ్రువీకరణ పత్రం ఒరిజినల్5. కుల ధ్రువీకరణ పత్రం 6. ఆధార్ కార్డు 7. పాస్పోర్ట్ సైజ్ ఫోటో (2)తదితర సర్టిఫికెట్లతో (వాలంటరీ హెల్ప్ లైన్ సెంటర్) నమోదు చేసుకోగలరని తెలిపారు.



అదేవిధంగా, ఎన్ఎస్ఎస్, డబ్ల్యూసి, టాస్క్,, సర్టిఫికెట్ కోర్స్ , లైబ్రరీ, ల్యాబ్స్ లాంటి వివిధ ఉన్నత విద్య సౌకర్యాలు మరియు ప్రతి సంవత్సరం జాబ్ మేళా నిర్వహించి చదువుతోపాటు ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తున్నటువంటి విద్యా సంస్థ అని, నెట్, సెట్, పీహెచ్డీ లాంటి ఉన్నత అర్హత తో కూడిన అపార అనుభవం గల అధ్యాపకులచే విద్యా బోధన చేస్తున్న ఏకైక విద్యా సంస్థ అని ఇంటర్మీడియట్ పాస్ అయిన ప్రతి విద్యార్థి దోస్త్ ఆన్లైన్ అడ్మిషన్ రిజిస్ట్రేషన్ లో గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మొదటి ప్రాధాన్యతగా ఎంచుకొని కళాశాలలో చేరగలరని ప్రిన్సిపాల్ కోరారు.



## కాకతీయ స్మార్ట్ కిడ్స్ స్కూల్‌లో ఘనంగా కిండర్‌గార్టెన్ గ్రాడ్యుయేషన్ డే

**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి )**

నగరంలోని కట్టారంపూర్‌లో ఉన్న కాకతీయ స్మార్ట్ కిడ్స్ స్కూల్‌లో బుధవారం కిండర్‌గార్టెన్ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. చిన్నారుల విద్యా ప్రయాణంలో ఇది ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ నగర కార్పొరేషన్‌కు చెందిన 40వ డివిజన్ కార్పొరేటర్ నలువాల పుష్పలత రవీందర్, 37వ డివిజన్ కార్పొరేటర్ కొడూరి ఏ.పి.పి. చంద్ర, 36వ డివిజన్ కార్పొరేటర్ తోట అనిల్, అలాగే రిషి స్కూల్స్ చైర్మన్ కామారపు చెన్నప్ప హాజరయ్యారు. అతిథులు విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ, చిన్నారులకు నాణ్యమైన విద్య అందిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని ప్రశంసించారు. పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్ మాట్లాడుతూ బాల్య విద్య ప్రాముఖ్యతను వివరించారు.ప్రిన్సిపల్ శ్రీమతి అర్చనా విద్యార్థులను అభినందిస్తూ, వారి భవిష్యత్తు విజయాలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులు నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అతిథులు, తల్లిదండ్రులు, సిబ్బందికి పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది.

## మానవత్వం చాటిన బాల్యమిత్రులు

- మృతుడి కుటుంబానికి రూ.65 వేల ఆర్థిక సాయం

**ఇల్లందకుంట, ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి):**

హుజూరాబాద్ ఏరియా ఆసుపత్రిలో సెక్యూరిటీగా విధులు నిర్వహిస్తున్న ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామానికి చెందిన ముప్పు నరేష్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఈ విషాద సందర్భంలో ఆయన బాల్యమిత్రులు మానవత్వాన్ని చాటుతూ ముందుకు వచ్చారు. నరేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన మిత్రులు, అనంతరం ఒక నిమిషం మౌనం పాటించారు. 200304 సంవత్సరాల్లో సిరిసేడు ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి వరకు కలిసి చదివిన స్నేహితులు నరేష్‌తో గడిపిన మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. "మాతో కలిసి ఆడి పాడి



చదువుకున్న మంచి మనసున్న స్నేహితుడిని కోల్పోవడం ఎంతో బాధాకరం" అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాల్యమిత్రులతో పాటు ఇంటర్, డిగ్రీ చదివిన తోటి మిత్రులు కలిసి రూ.65 వేల నగదును నరేష్ భార్యకు అందజేశారు. నరేష్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని, భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు ఎదురైనా తోడుగా నిలుస్తామని మిత్రులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిరిసేడు గ్రామానికి చెందిన బాల్యమిత్రులు, అలాగే ఇంటర్, డిగ్రీ మిత్రబృందం సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత వారోత్సవాలపై విద్యార్థులకు అవగాహన

**కరీంనగర్ క్రైం,ఏప్రిల్ 15,ప్రజాజ్యోతి:**

రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా స్థానిక వివేకానంద రెసిడెన్షియల్ స్కూల్ లో బుధవారం , "చిల్డ్రన్స్ రోడ్ సేఫ్టీ డే" కార్యక్రమం త్రి టౌన్ సిఐ తిరుమల్ గౌడ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ హెల్మెట్ ధరించడం యొక్క ప్రాముఖ్యత,పాదచారులుగా సురక్షితంగా నడవడం,స్కూల్ బస్సులో సురక్షితంగా ఎక్కడం,దిగడం,రోడ్డు దాటే సరైన విధానం,మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే ప్రమాదాలు, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే ప్రమాదాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో 200 మంది విద్యార్థులు,పాఠశాల ప్రిన్సిపాల్ డా. రితేష్ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## సేవలకు సత్కారం... హోంగార్డు శ్రీధర్‌కు వీడ్కోలు

**కరీంనగర్ క్రైం,ఏప్రిల్ 15,ప్రజాజ్యోతి:**

పోలీసు శాఖలో 33 ఏళ్ల పాటు విధులు నిర్వర్తించిన హోంగార్డు మండ శ్రీధర్ బుధవారం పదవీ విరమణ పొందారు.ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం హోంగార్డు మండ శ్రీధర్‌ను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ హుజూరాబాద్ పోలీస్ స్టేషన్‌లో పనిచేసిన శ్రీధర్ తన సేవాకాలంలో క్రమశిక్షణతో పాటు అంకితభావంతో విధులు నిర్వహించారని తెలిపారు.క్షేత్రస్థాయిలో హోంగార్డుల సేవలు కీలకమని పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో ఏసీపీ (ఏఆర్) ప్రతాప్,రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రవి తదితరులు పాల్గొన్నారు.




## రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలి

- కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం

**కరీంనగర్ క్రైం,ఏప్రిల్ 15,ప్రజాజ్యోతి:**

రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అన్నారు,బుధవారం శాతవాహన యూనివర్సిటీలో అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం హాజరయ్యారు ,ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఈ నెల 13 నుండి 18 వరకు కమిషనరేట్ వ్యాప్తంగా రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో అధిక శాతం యువతే ప్రాణాలు కోల్పోవడం ఆందోళనకరమని,దీనిని అరికట్టేందుకు ప్రతి



ఒక్కరూ డిఫెన్సివ్ డ్రైవింగ్ అలవాటు చేసుకోవాలని సూచించారు.జిల్లాలో గతేడాది 200 మంది రోడ్డు ప్రమాదాల్లో మరణించగా,అందులో ద్విచక్ర వాహనదారులే ఎక్కువగా ఉన్నారు అని తెలిపారు,పోలీసుల కఠిన చర్యల వల్ల ప్రమాదాల రేటు 17 శాతం తగ్గిందని అన్నారు,ఈ కార్యక్రమంలో కొత్తపల్లి స్టేషన్ అధికారి (ట్రైనీ ఐపీఎస్) సోహం సునీల్, ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్,రిజిస్ట్రార్ సతీష్ కుమార్,విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాగృతిలో జమ్మికుంటలో నాయకులు చేరిక

**జమ్మికుంట, ఏప్రిల్15(ప్రజాజ్యోతి ):** జమ్మికుంట పట్టణానికి చెందిన వైఎస్ఆర్టీపీ షర్మిల పార్టీ మండల అధ్యక్షుడు అంబాల హరీష్‌తో పాటు కొందరు నాయకులు కల్వకుంట్ల కవిత సమక్షంలో మంగళవారం హైదరాబాద్ లో తెలంగాణ జాగృతి లో చేరారు. ఈ సందర్భంగా కవిత వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం అంబాల హరీష్ మాట్లాడుతూ... రానున్న రోజుల్లో కవిత నాయకత్వంలో పని చేస్తూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించాలని లక్ష్యంగా పెట్టుకుని తెలంగాణ జాగృతిలో చేరినట్లు తెలిపారు. యువతకు ప్రాధాన్యత ఇస్తూ సమాజ సేవ చేయడానికి ఈ వేదిక అనుకూలమని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, స్థానిక స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు రితీష్, నరేష్, సురేష్, విజయ్, శ్రీనివాస్, రమేష్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ.

- **సర్పంచ్ జిన్నా అనూష అనిల్ కుమార్...**

**కోనరావుపేట, ఏప్రిల్.15(ప్రజాజ్యోతి)**

కొనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో ని ఉపాధి హామీ జరుగుతున్న ప్రదేశాన్ని సర్పంచ్ జిన్న అనూష అనిల్ కుమార్ సందర్శించారు. గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలకు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని 10 గంటల లోపు పనులు ముగించుకొని ఇంటికి తిరిగిరావాలని కోరారు. అలాగే ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కూలీల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వాసం పెల్లి శ్రీనివాస్, వార్డు సభ్యులు జాగిర్ కిరణ్, సిద్ర వేణి నరేష్, పంచాయతీ కార్యదర్శి రాజయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ మొకన పెల్లి శ్రీధర్, రేగుల పరశురాములు, తదితరులు పాల్గొన్నారు



# మల్లన్నపల్లిలో మహిళా సంఘ భవనానికి భూమిపూజ

- **మహిళా సాధికారతకు మరో ముందడుగు**

**ఇల్లందకుంట ఏప్రిల్ 15(ప్రజాజ్యోతి):**

ఇల్లందకుంట మండలం మల్లన్నపల్లి గ్రామంలో మహిళల అభివృద్ధికి దోహదపడే మహిళా సంఘ భవన నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పసునూటి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి బండారి మహేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా సందడి చేశారు. ఈ సందర్భంగా గ్రామం పండుగ వాతావరణాన్ని తలపించింది. సంప్రదాయ వేషధారణలో మహిళలు హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహిళా సంఘాల సభ్యులు ఐక్యంగా పాల్గొనడం గ్రామంలో మహిళా ఐక్యతను ప్రతిబింబించింది. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్రం ఏర్పడి ఏళ్లైనా గ్రామాల్లో మహిళా సంఘాలకు తగిన సౌకర్యాలు లేకపోవడం బాధాకరమన్నారు. సమావేశాలు, శిక్షణలు, స్వయం ఉపాధి కార్యక్రమాలు నిర్వహించేందుకు సరైన వేదిక లేక మహిళలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మహిళా సంఘ భవనం నిర్మాణంతో ఆ సమస్యలు తీరుతాయని చెప్పారు. మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ప్రత్యేక వేదికలు అవసరమని, ఈ భవనం ద్వారా శిక్షణలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించవచ్చని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం మహిళా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శి మహేందర్ మాట్లాడుతూ, భవనం పూర్తయిన తర్వాత మహిళలకు సమావేశాలు, శిక్షణ శిబిరాలు నిర్వహించేందుకు ఇది కేంద్రంగా మారుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు ఆనందం వ్యక్తం చేస్తూ, తమకు ప్రత్యేక భవనం కల్పించడంపై కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని, ఈ భవనం తమ అభివృద్ధికి తోడ్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మల్లన్నపల్లిలో మహిళా సంఘ భవనానికి భూమిపూజ కార్యక్రమం గ్రామంలో మహిళా సాధికారత దిశగా ముఖ్యమైన అడుగుగా నిలిచిందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.





## విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన: చందుర్తి ఎస్సై జె. రమేష్.

**వేములవాడ,ఏప్రిల్,15:ప్రజాజ్యోతి**

రోడ్డు భద్రత వారోత్సవలో భాగంగా చందుర్తి మండలం మూడపల్లి గ్రామం లో చందుర్తి ఎస్ ఐ జె రమేశ్ రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని, దీని నివిస్మరించడం వల్లప్రాణాపాయం సంభవిస్తుందని పేర్కొన్నారు. బుధవారం చందుర్తి మండలం మూడపల్లి ZPHS పాఠశాలలో 'అరైవ్ అలైవ్' పేరుతో అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎస్సై మాట్లాడుతూ...రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఏటా ఈ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. వాహనదారులు ప్రయాణ సమయంలో తప్పనిసరిగా సీటు బెల్టు ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్ వంటి పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనం నడపడం, డ్రైవింగ్ చేస్తూ సెల్‌ఫోన్ మాట్లాడటం వంటివి ప్రమాదాలకు ప్రధాన కారణాలని, వీటిని పూర్తిగా మానుకోవాలని ఆయన హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించకుండా క్రమశిక్షణతో వ్యవహరించాలని కోరుతూ, వాహనదారులతో ఆయన ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## శ్రీరామ సంపూర్ణ గీతా హవన యజ్ఞం

- **యజ్ఞంలో పాల్గొన్న సర్పంచ్ శ్రీవాణి దంపతులు**

**ధర్మారం,ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి):**

ధర్మారం మండలం సాయంపేట గ్రామంలో ఆంజనేయ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ శ్రీరామ సంపూర్ణ గీతా హవన యజ్ఞము అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ పవిత్ర యజ్ఞం శ్రీ శ్రీ శ్రీ శ్రీహరి మౌనస్వామి రోటిగూడెం గారి దివ్య ఆశీర్వాదాలతో,వారి శిష్యుల సమక్షంలో భక్తి శ్రద్ధలతో జరిగింది.యజ్ఞంలో వేద మంత్రోచ్చారణల మధ్య హోమాలు నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కూస శ్రీవాణి తిరుపతి మాట్లాడుతూ... ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామంలో శాంతి,ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఉపసర్పంచ్ దయ్యాల రజిత రాకేష్ కూడా కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన ఆలయ కమిటీని అభినందించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు చెనెల్లి సత్తయ్య, ఉపాధ్యక్షులు ఆవుల పోషయ్య, కోశాధికారి బోలిశెట్టి సుధాకర్,యజ్ఞ నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. కార్యక్రమం సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేశారు.అలాగే కమిటీ సభ్యులు బోలిశెట్టి రాజిరెడ్డి,బొమ్మగాని మహేష్, ఆమ సంతోష్,ఆకునూరి మల్లేష్,నస్పూరి సత్తయ్య, ఐలవేణి అంజయ్య,మేకల దుబ్బయ్య,చెనెల్లి మనోజ్ తదితరులు చురుకుగా పాల్గొన్నారు.గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో హాజరై యజ్ఞంలో పాల్గొని పూజలు చేసి తమ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమం గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పడంతో పాటు ప్రజలలో ధార్మిక చైతన్యాన్ని పెంపొందించింది. యజ్ఞం అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.





## గ్రామపంచాయతీకి అంబేద్కర్ చిత్రపటం బహుకరణ

**ధర్మారం,ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి):**

ధర్మారం మండలంలోని నర్సింగాపూర్ గ్రామ పంచాయతీకి మాల యూత్ అధ్యక్షులు దుద్దేల రమేష్ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని సర్పంచ్ బంగుటపు కొమురయ్యకు అందజేశారు.అనంతరం రమేష్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం గురించి వివరించి, ప్రతి ఒక్కరూ ఆయన ఆలోచనలను ఆచరణలో పెట్టాలని,సమానత్వం, న్యాయంకోసంకృషిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, మాల యూత్ సభ్యులు,గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన

**ధర్మారం,ఏప్రిల్ 15(ప్రజా జ్యోతి):**

ధర్మారం మండల కేంద్రంలోని బ్రిలియంట్ హైస్కూల్‌లో బుధవారం 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ధర్మారం ఎస్ఐ ఎం. ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.అలాగే బస్సు ఎక్కే సమయంలో జాగ్రత్తలు పాటించడం,రోడ్డు క్రాస్ చేసే సమయంలో ఎడమకుడి వైపులు పరిశీలించడం ఎంత ముఖ్యమో వివరించారు. మూల మలుపుల వద్ద నెమ్మదిగా వెళ్లడం,ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని చెప్పారు. విద్యార్థులు రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించుకుని, తాము మాత్రమే కాకుండా ఇతరులను కూడా జాగ్రత్తగా ఉండేలా ప్రోత్సహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.




## రోడ్డు భద్రత మనందరి బాధ్యత

- **సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్ర చారి.....**

**ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 15(ప్రజాజ్యోతి)**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బుధవారం రోజు పోలీసులు రహదారి పక్కన ట్రాఫిక్ సూచిక బోర్డు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ సూచన డ్రైవర్లు జాగ్రత్తగా వాహనాలు నడపడానికి సహాయపడుతుంద ని ట్రాఫిక్ నియమాల్ పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చునని ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ,సీట్ బెల్టు ను వాహనా దారులు ఉపయోగించాలని జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల డిఎస్పి నాగేంద్ర చారి ఎల్లారెడ్డిపేట సిఐ వెంకటేష్ ఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి పోలీసులు పాల్గొన్నారు.



# బ్రాండ్ ఇమేజ్ గా కోట రెజోనెన్స్ కళాశాల

- **రాష్ట్రస్థాయి ఫస్ట్ మార్కులు రావడం గర్వకారణం**
- **చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**కరీంనగర్ టౌన్,ఏప్రిల్ 15(ప్రజాజ్యోతి )**







కరీంనగర్ లోని కోట ఇన్స్టిట్యూట్ వారి రెజోనెన్స్ జూనియర్ కాలేజ్ కరీంనగర్ కు ఇంటర్ ఫలితాల ద్వారా రాష్ట్ర స్థాయి గుర్తింపు తెచ్చి పెట్టిందని ఇది కరీంనగర్ కు గర్వకారణమని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు కరీంనగర్ లోని రేకుర్తి లో గల కెపిఎస్ హైస్కూల్లో కోట రెజోనెన్స్ జూనియర్ కాలేజ్ విద్యార్థులకు రాష్ట్రస్థాయి ఫస్ట్ మార్కులు వచ్చిన సందర్భంగా బుధవారం ఏర్పాటుచేసిన అభినందన సభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు కరీంనగర్లో అనతి కాలంలోనే కార్పొరేట్ కళాశాలలను తలదన్నేలా గ్రామీణ ప్రాంతం నుండి మట్టిలో మాణిక్యాలను వెలికి తీయాలనె ఉద్దేశంతో ఉత్తమ పౌరులుగా తయారు చేయాలనే సంకల్పంతో కోట విద్యాసంస్థలను స్థాపించిన చైర్మన్ డాక్టర్ డి అంజిరెడ్డిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు ప్రపంచంలో చదువును మించిన ఆయుధం లేదని కష్టపడి చదువుకున్న వారే ఉన్నత స్థానాలలో ఉన్నారని కోట విద్యాసంస్థలు భవిష్యత్తులో మరిన్ని అద్భుత విజయాలు సాధించాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆకాంక్షించారు మరో అతిథి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు వచ్చిన అంజిరెడ్డి కరీంనగర్ కు రాష్ట్రస్థాయిలో కీర్తి తీసుకురావడం మనందరికీ గర్వకారణం అన్నారు ఫలితాలు రావడానికి ఇంకా టైం పడతది అనుకున్నా ఒక యజ్ఞంలా కృషిచేసి తొందరలోనే ఫలితం వచ్చేలా కృషిచేసిన డాక్టర్ డి అంజిరెడ్డి ఇదే స్ఫూర్తితో రాష్ట్రస్థాయి పరంపర కొనసాగించాలని కోరారు కోట ఇన్స్టిట్యూట్ అనేది ఇప్పుడు కరీంనగర్లో బ్రాండ్ ఇమేజ్ గా మారిందని కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు రాబోయే రోజుల్లో నెంబర్ వన్ గా కరీంనగర్ను తీర్చిదిద్దాలనే దానికి కోట విద్యాసంస్థలు బాటలు వేశాయని అన్నారు మరో అతిథి ట్రస్మ అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ కోట విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ డి అంజిరెడ్డి యొక్క క్రమశిక్షణ అతనిని బ్రాండ్ ఇమేజ్కు దగ్గరగా తీసుకువెళ్లిందని అన్నారు కోట విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ డి అంజిరెడ్డి మాట్లాడుతూ ఇక్కడి విద్యార్థులు ఎక్కడికో వెళ్లకుండా స్మార్ట్ క్లాస్ విద్యా విధానం ద్వారా స్థానికంగానే మంచి విద్య అందించాలనే ఉద్దేశంతో కోట విద్యాసంస్థలను స్థాపించి తొలి ప్రయత్నం లోనే రాష్ట్రస్థాయి మార్కులు సాధించడం గర్వకారణంగా ఉందని అన్నారు విద్యార్థులు వారి తల్లిదండ్రులు అధ్యాపక బృందం ఇచ్చిన ప్రోత్సాహంతో భవిష్యత్తులో మరిన్ని సంచలనాలు నమోదు చేస్తామని డాక్టర్ డి అంజిరెడ్డి అన్నారు రాష్ట్రస్థాయిలో ఫస్ట్ మార్క్ సాధించిన ప్రథమ సంవత్సరం ఎంపీసీలో గాలి సౌమ్యశ్రీ 469, ద్వితీయ సంవత్సరం కే సహన శ్రీ 995 , ద్వితీయ సంవత్సరం బైపీసీలోజి రోషిని 993 , బైపిసి ప్రథమ సంవత్సరంలో పి శరణ్య438 లను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ట్రస్మా అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు లు అందించి పూల గుచ్చం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కోట విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ డి అంజిరెడ్డి ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పట్టణాల అభివృద్ధికి 'అర్బన్ ఛాలెంజ్ ఫండ్'

- **కేంద్ర మార్గదర్శకాలపై వీడియో కాన్ఫరెన్స్**

**కరీంనగర్ బ్యూరో,ఏప్రిల్ 15( ప్రజాజ్యోతి )**

కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయం నుండి ఈ సమావేశంలో కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, డిప్యూటీ కమీషనర్లు వేణు మాధవ్, ఖాధర్ మొహియుద్దీన్, ఎస్ఈ రాజ్‌కుమార్, ఇంజనీరింగ్ విభాగం ఈఈలు, డీఈలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ రాష్ట్రాల మున్సిపల్ శాఖలకు మార్గదర్శకాలను విడుదల చేశారు. అర్బన్ ఛాలెంజ్ ఫండ్ పథకం అమలు విధానం, ప్రాజెక్టుల గుర్తింపు, నిధుల సమీకరణ, వినియోగం తదితర అంశాలపై వివరించారు.పట్టణాల్లో చేపట్టబోయే ప్రాజెక్టులను మూడు ప్రధాన విభాగాలుగా విభజించి, అమలు చేయాల్సిన విధానాలపై పలు సూచనలు చేశారు. పట్టణాభివృద్ధిలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి మున్సిపల్ సంస్థలు చురుకైన చర్యలు తీసుకోవాలని, సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.ఈ సందర్భంగా మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ మాట్లాడుతూ, మున్సిపాలిటీలు మరియు నగరపాలక సంస్థలు తమ స్వంత ఆదాయ వనరులను పెంచుకోవాలని అన్నారు. ప్రాజెక్టులను "ఛాలెంజ్ మోడ్"లో ఎంపిక చేసి పారదర్శక సంస్కరణలు అమలు చేయాలని సూచించారు. కేవలం ప్రతిపాదనలు కాకుండా ఆదాయం సృష్టించే ప్రాజెక్టులను గుర్తించడం కీలకమని స్పష్టం చేశారు.



## ఏసీబీకి చిక్కిన మున్సిపల్ ఏఈ

- **రూ. 50వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న అధికారులు**

**హుజూరాబాద్, ఏప్రిల్ 15, ప్రజా జ్యోతి :**

హుజూరాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ఏఈగా విధులు నిర్వహిస్తున్న సుధాకర్ రెడ్డిని ఓ కాంట్రాక్టర్ వద్ద లంచం తీసుకుంటుండగా ఏసీబీ డీఏస్పీ విజయ్ కుమార్ అద్వర్యంలో రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఏసీబీ సీఐ పున్నం చందర్ తెలిపిన వివరాల ప్రకారం... పట్టణంలోని వరంగల్ రోడ్డులో ఓ కాంట్రాక్టర్ రూ 24 లక్షల నిధులతో డ్రైనేజీ నిర్మాణ పనులను చేపడుతున్నాడు. గత కొన్ని రోజులు క్రితం రూ 4 లక్షలు ఎంబీ రికార్డు చేయించుకోని తీసుకున్నాడు. మిగతా డబ్బుల కోసం ఎంబీ రికార్డు చేయమని కాంట్రాక్టర్ ఏఈని కోరగా రూ. 50వేలు లంచం డిమాండ్ చేసినట్లు తెలిపాడు. ఏఈ సుధాకర్ రెడ్డి లంచం డిమాండ్ చేయడంతో కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులను సంప్రదించగా బుధవారం హుజూరాబాద్ బస్ డిపో ప్రాంతంలో లంచం తీసుకుండగా సుధాకర్ రెడ్డిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు తెలిపారు. పట్టుబడ్డ ఏఈని మున్సిపల్ కార్యాలయానికి తీసుకువచ్చి సుధాకర్ రెడ్డి తో మున్సిపల్ కార్యాలయ సిబ్బందిని విచారించారు. కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు సీఐ తెలిపారు. ఈ దాడుల్లో సీఐ తిరుపతి, ఏస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రధానోపాధ్యాయుడు చందూరి రాజిరెడ్డికి రాష్ట్రస్థాయి సన్మానం

**కరీంనగర్ టౌన్,ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి )**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చందూరి రాజిరెడ్డిని ఉత్తమ పనితీరు కనబరిచినందుకు రాష్ట్ర విద్యాశాఖ ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా పాఠశాల విద్యాసంచాలకులు నవీన్ నికోలస్ రాష్ట్ర విద్యాశాఖ కార్యాలయానికి ఆహ్వానించి శాలువా, ప్రశంసాపత్రంతో గౌరవించారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రతి సంవత్సరం అధిక సంఖ్యలో విద్యార్థులను పాఠశాలలో చేర్పించడం ద్వారా విద్యార్థుల సంఖ్యను 182కి పెంచడం, మధ్యాహ్న భోజన పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడం, విద్యార్థుల్లో పాఠశాల పట్ల ఆసక్తి పెంపొందించేందుకు పలు కార్యక్రమాలు నిర్వహించడం వంటి అంశాలు ప్రశంసలకు పాత్రమయ్యాయి. అలాగే ఉపాధ్యాయ బృందంతో సమన్వయం పాటిస్తూ, గ్రామ ప్రజాప్రతినిధులు, దాతల సహకారంతో పాఠశాల అభివృద్ధికి కృషి చేయడం వల్ల గుల్లకోట ప్రాథమిక పాఠశాల జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు సాధించింది. విద్యార్థులకు కార్పొరేట్ పాఠశాలలకు సమానంగా మూడు రకాల యూనిఫార్ములు, బూట్లు, టైలు అందించడం, క్రమశిక్షణతో కూడిన ఆటపాటల ద్వారా విద్యను బోధించడం, సమాజం నుంచి విరాళాలు సేకరించి పాఠశాలకు భౌతిక వసతులు కల్పించడం విశేషం. ఇటీవల రూ.2 లక్షల వ్యయంతో పాఠశాలకు రంగులు వేయించడం, 45 ఇంచుల టీవీ ద్వారా డిజిటల్ విద్యను అందించడం, అదనపు తరగతి గది ఏర్పాటు వంటి చర్యలు చేపట్టారు. అదనంగా, స్వయంగా ల్యాప్‌టాప్‌ను పాఠశాలకు అందించి 5వ తరగతి విద్యార్థులకు కంప్యూటర్ విద్య, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై ప్రాథమిక అవగాహన కల్పిస్తున్నారు. ప్రతి సంవత్సరం విద్యార్థులను విజ్ఞాన విహార యాత్రలు, వనమహోత్సవ కార్యక్రమాలకు తీసుకెళ్లడం ద్వారా వారి లో ఆసక్తి పెంపొందిస్తున్నారు. పాఠశాల నిర్వహణలో విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ మధ్యాహ్న భోజన కమిటీ, పచ్చదనంపరిశుభ్రత కమిటీ, క్రమశిక్షణ కమిటీ, క్రీడా కమిటీలు ఏర్పాటు చేసి నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తున్నారు. ప్రతినెల తల్లిదండ్రులుఉపాధ్యాయుల సమావేశాలు నిర్వహించి విద్యార్థుల అభ్యాసంపై చర్చిస్తూ పాఠశాల అభివృద్ధిలో తల్లిదండ్రులను భాగస్వా



మ్యం చేస్తున్నారు.ఈ సందర్భంగా వరంగల్ ప్రాంతీయ విద్యా సంచాలకులు సత్యనారాయణ రెడ్డి, జగిత్యాల జిల్లా విద్యాశాఖ అధికారి కే. రాము, ఎండపల్లి మండల విద్యాధికారి సముద్రాల హరికృష్ణ, గుల్లకోట గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేశం గౌడ్, ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు ప్రధానోపాధ్యాయుడు చందూరి రాజిరెడ్డిని అభినందించారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించడమే సంస్థ ప్రధాన లక్ష్యం..

- **సీడ్స్ కార్పొరేషన్ విత్తనాలనే రైతులు వాడాలి..**
- **ప్రకటనలు చూసి మోసపోవద్దు**
- **విత్తనాల కొనుగోలులో రైతుల అప్రమత్తంగా వ్యవహరించాలి**
- **తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి**

**కరీంనగర్ బ్యూరో,ఏప్రిల్ 15 (ప్రజాజ్యోతి )**

జిల్లాలో రాబోయే వానాకాలం సీజన్‌కు సంబంధించి రైతులకు విత్తన కొరత లేకుండా చూడటమే ప్రభుత్వ లక్ష్యమని దీంతోపాటు నాణ్యమైన విత్తనాలను తమ సంస్థ ద్వారా అందిస్తామని తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి పేర్కొన్నారు. వానా కాలం సీజన్లో రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించే అంశంపై బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో విత్తన డీలర్లు, సహకార సంఘాల సీఈఓలు, ఎఫ్‌పీఓలు, ఏఆర్ఎస్‌కే ప్రతినిధులతో చైర్మన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తో పాటు పలువురు అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో విత్తన సరఫరా వ్యవస్థను బలోపేతం చేయడమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. సీడ్స్ కార్పొరేషన్ కరీంనగర్ యూనిట్ రంగపేట నుంచి నాణ్యమైన విత్తనాలను ఉమ్మడి జిల్లా రైతులకు సరఫరా చేస్తామని తెలిపారు. తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ పనితీరును చైర్మన్ అన్వేష్ రెడ్డి వివరించారు. మన రైతులు పండించిన విత్తనాలనే సేకరించి, వాటిని అధునాతన ల్యాబ్‌లలో పరీక్షించి, నాణ్యత నిర్ధారణ అయిన తర్వాతే తిరిగి రైతులకు సాగు కోసం అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రైవేట్ కంపెనీలకు దీటుగా ప్రభుత్వ విత్తనాల నాణ్యత ఉంటుందని అన్వేష్ రెడ్డి గారు భరోసా ఇచ్చారు. రైతుల ఆర్థిక అభ్యున్నతే లక్ష్యంగా సంస్థ పని చేస్తుందన్నారు. ప్రస్తుత సీజన్‌కు అవసరమైన వరి విత్తనాలు సమృద్ధిగా ఉన్నాయని వెల్లడించారు. ప్రస్తుతం మార్కెట్లో డిమాండ్ ఉన్న సన్నారకల్లో ప్రధానంగా బీపీటీ 5204, ఆర్ఎన్ఆర్ 15048, కెఎన్ఎం 1638 జేజీఎల్ 27356 రకాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. దొడ్డు రకాల విషయానికి వస్తే కెఎన్ఎం 118, ఎమ్‌టియు 1010 రకాలను నిల్వ ఉంచినట్లు తెలిపారు. వీటితో పాటు భూసారాన్ని పెంచే పచ్చిరొట్ట విత్తనాలైన జీలుగ, జనుమును పిల్లిపెసర రైతులకు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. డీలర్లు ఎట్టి పరిస్థితులో సంస్థ విత్తనాలు అమ్మాల్సిందేననిసూచించారు. కేవలం రాయితీపై ఇచ్చే విత్తనాల విక్రయానికే పరిమితం కాకుండా, ప్రభుత్వం సేకరించిన అన్ని రకాల విత్తనాలను విక్రయించాలని ఆదేశించారు. లైసెన్స్ ఉన్న ప్రతి డీలర్ తప్పనిసరిగా ప్రభుత్వ విత్తనాభివృద్ధి సంస్థ విత్తనాలను తమ తమ దుకాణాల్లో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. వాటిపై విస్తృతంగా అవగాహన కల్పిస్తూ రైతులకు విక్రయించాలని సూచించారు. సుమారు 2.8 లక్షల ఎకరాలు వ్యవసాయ అధికారులు అంచనా వేశారని తెలిపారు. సుమారు 60వేల క్వింటాళ్ల విత్తనాలు అవసరం అవుతాయని పేర్కొన్నారు. కనీసం 25 వేల క్వింటాళ్ల నాణ్యమైన విత్తనాలను సంస్థ ద్వారా సరఫరా చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. గ్రామాల్లో మహిళా సంఘాలు ప్రభుత్వ విత్తనాలను విక్రయించేందుకు పెద్ద ఎత్తున సహకరించాలని కోరారు. "రైతులు నకిలీ విత్తనాల బారిన పడకుండా రక్షణ కల్పించడంతో పాటు, నిజాయితీగా వ్యాపారం చేసే డీలర్ల హక్కులను నూతన విత్తన చట్టం కాపాడుతుంది" అని ఆయన పేర్కొన్నారు. అందరూ సమన్వయంతో పనిచేసి అటు రైతులు సంస్థ అభివృద్ధికి దోహదపడాలని కోరారు. గ్రామ గ్రామానా ప్రభుత్వ విత్తనాలను రైతులు పెద్ద ఎత్తున కొనుగోలు చేసేలా ప్రత్యేక ప్రణాళిక రచిస్తున్నామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. ఇందుకోసం స్వశక్తి మహిళా సంఘాలు వ్యవసాయ అధికారులు పంచాయతీ కార్యదర్శుల సహకారంతో ముందుకు వెళ్తామన్నారు. ప్రభుత్వ విత్తనాల విక్రయం పై విస్తృతంగా గ్రామ గ్రామానా మార్కెటిం



గ్ నిర్వహించి పెద్ద ఎత్తున కొనుగోలు చేసేలా రైతులను అప్రమత్తం చేస్తామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ విత్తనాలను రైతులు కొనుగోలు చేసేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. త్వరలో జిల్లా స్థాయిలో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించి ప్రభుత్వ విత్తనాల విక్రయం పై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు. రైతులు విత్తనాల కొనుగోలు సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మోసపూరిత ప్రకటనల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్డిఓ కే మహేశ్వర్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీధర్, జిల్లా సహకార అధికారి సీడ్ కార్పొరేషన్ మేనేజర్ రాజీవ్ కుమార్, కరీంనగర్ ప్రాంతీయ మేనేజర్ విష్ణు వర్ధన్ రెడ్డి, జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలు సబిత, ఏడీఏలు, మండల వ్యవసాయ అధికారులు, విత్తన అధికారులు శ్రీకాంత్, మౌనిక, డీలర్లు, ఎఫ్‌పీఓ మహిళా సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# తెలంగాణ వార్డు సభ్యుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలి

- **వార్డు సభ్యులకు గౌరవ వేతనం అందించాలి ;**
- **వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులుఅతికం రాజశేఖర్ గౌడ్**

**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 15 ప్రజాజ్యోతి**

ఉత్తర తెలంగాణ వార్డు సభ్యుల సంక్షేమ సంఘం ముఖ్య నాయకుల సమావేశం కరీంనగర్ జిల్లా కేంద్రం లోని ప్రవైట్ హాల్ లో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కరుణాకర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర వార్డు సభ్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలలో వార్డు సభ్యులు అనేక రకాల సేవలు చేస్తున్నారని కానీ ఎటువంటి వేతనం రాష్ట్ర ప్రభుత్వం అందించడం లేదని తెలంగాణ రాష్ట్రంలో వార్డు సభ్యులకు వేతనాలు అందజేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో వార్డు సభ్యులకు ప్రత్యేకమైన 25 లక్షల ఇన్సూరెన్స్ ను కల్పించి వార్డు సభ్యులకు భరోసా కల్పించాలని పేర్కొన్నారు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయతీ వార్డు సభ్యులకు గ్రామపంచాయతీ పరిధిలో ప్రత్యేకమైన హక్కులు ఇవ్వాలని తెలిపారు. భారత దేశంలోని నాలుగు రాష్ట్రాలలో వార్డు సభ్యులకు వేతనాలు అమలు చేస్తున్నారని కానీ మన తెలంగాణ రాష్ట్రంలో వేతనాలు అమలు చేయడం లేదని తక్షణమే వేతనాలు అమలు చేయాలని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వార్డు సభ్యులకు 3000 రూపాయల కనీస గౌరవ భృతి వేతనం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం ముఖ్య నాయకులకు సభ్యత్వాన్ని అందజేశారు. వార్డు సభ్యుల సంక్షేమ లక్ష్యంగా సమస్యల పరిష్కారమే దిశగా వార్డు సభ్యుల సంక్షేమ సంఘం నిరంతరం పనిచేస్తుందని ప్రతి ఒక్కరు సభ్యత్వం తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కరుణాకర్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఆకుల శ్రీదేవి అనిల్, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు తీగుట్ల నవీన్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు అమ్మిగల్ల గోపాల్ సిద్ధిపేట జిల్లా అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు నరేష్ నిర్మల్ జిల్లా అధ్యక్షులు నరసయ్య, రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ నాగుల సాంబయ్య గౌడ్ ,రాష్ట్ర అధికార ప్రతినిధి డి. శ్రీకాంత్ రాష్ట్ర ముఖ్య సలహాదారు గడప కోటేష్ కుమార్ రాష్ట్ర సలహాదారు ఈర్ల రామచందర్, అన్ని ఉమ్మడి జిల్లాల ముఖ్య నాయకులు గంగాధర వెంకటరమణ జమున, తిరుమల, శ్రీకాంత్ గౌడ్, ఎదురుగట్ల అజయ్, దూస రాజశేఖర్, గుండెకార్ల శ్రీనివాస్, వంశీ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినికి కాంగ్రెస్ నాయకుని ఆర్థిక సాయం

**చొప్పదండి, ఏప్రిల్ 15 ( ప్రజాజ్యోతి):**

ఇంటర్మీడియట్ లో అత్యధిక మార్కులు సాధించిన ఆర్నకొండ గ్రామానికి చెందిన బాసం సునీత_స్వామి కూతురు అనుష్క అనే విద్యార్థినికి పై చదువులకోసం కాంగ్రెస్ నాయకుడు మచ్చ రమేష్ రు.5000 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మొదుంపెల్లి మహేష్, గడమల్ల గంగారం,కేతిరెడ్డి మణిశంకర్ రెడ్డి,గడ్డం తిరుపతి రెడ్డి, ఎల్లాల సంతోష్ రెడ్డి,పిట్ట కనకయ్య, బూస అజయ్ తదితరులు పాల్గొన్నారు.






## అరైవ్ అలైవ్"తో అవగాహన – రోడ్డు నియమాలపై ప్రతిజ్ఞ.. ఎస్సై తిరుపతి


**వీణవంక, ఏప్రిల్ 15 ( ప్రజాజ్యోతి )**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల కేంద్రంతో పాటు ఘన్ముక్ల మోడల్ స్కూల్‌లో ఎస్సై ఆవుల తిరుపతి ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై తిరుపతి మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. 18 సంవత్సరాలు నిండని వారు వాహనాలు నడపడం చట్ట విరుద్ధమని, అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వేసవి సెలవుల్లో విద్యార్థులు తల్లిదండ్రుల పర్యవేక్షణలో ఉండాలని, ఈతకు లేదా డ్రైవింగ్‌కు వెళ్లేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇటీవల పెరుగుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు విద్యార్థుల ద్వారా తల్లిదండ్రులకు పోస్ట్ కార్డులు పంపించారు. అనంతరం గ్రామస్తులు, విద్యార్థులతో కలిసి రోడ్డు భద్రత నియమాలపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తాళ్లపల్లి మహేష్ గౌడ్, మండల విద్యాధికారి శోభారాణి, ప్రధానోపాధ్యాయులు మొయిజ్ భేగ్, పాలక వర్గ సభ్యులు నీల శ్రీకాంత్, వోరెం అవినాష్, రాధాకృష్ణ, సంపత్ రెడ్డి, బాపూరావు, గొడుగు రాజు తదితరులు పాల్గొన్నారు.

## అమర్నాథ్ యాత్రికులకు ప్రభుత్వ ఆసుపత్రిలో హెల్త్ సర్టిఫికెట్

**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 15 (ప్రజా-జ్యోతి )**

అమర్నాథ్ యాత్ర2026 కు సంబంధించి యాత్రకు వెళ్ళదలిచే భక్తులు తప్పనిసరి ఆరోగ్య దృవీకరణ పత్రం ని కరీంనగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పొందవచ్చని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వీరారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఈ యాత్రకు వెళ్లాలనుకునే భక్తులకు ఈ సర్టిఫికెట్ తప్పనిసరి అని, కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రిలోని ప్రత్యేక వైద్యుల ఆధ్వర్యంలో యాత్రికులకు పరీక్షలు నిర్వహించి ఆరోగ్య దృవీకరణ పత్రం అందజేస్తామని తెలిపారు.



# వేములవాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని ములవాగు ఇసుక రీచ్ ఆకస్మిక తనిఖీ.

- **అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.**
- **వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు.**

**వేములవాడ,ఏప్రిల్,15:ప్రజాజ్యోతి**

వేములవాడ పట్టణ. పోలీస్ స్టేషన్ పరిధిలోని ములవాగు ఇసుక రీచ్‌ను పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ తో కలసి డీఎస్పీ శ్రీనివాసులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఇసుక తవ్వకాల విధానం,రవాణా అనుమతులు,రికార్డుల నిర్వహణ తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 'మన ఇసుక వాహనం' ఆన్లైన్ విధానం ద్వారానే ఇసుక సరఫరా చేయాలని అధికారులకు సూచించారు. అక్రమంగా ఇసుక రవాణా చేయడం, అనధికార నిల్వలు ఉంచడం వంటి చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి, వాహనాలను సీజ్ చేస్తామని డీఎస్పీ హెచ్చరించారు.ఇసుక రవాణాలో పారదర్శకత పాటిస్తూ ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా అనుసరించాలని ఆయన స్పష్టం చేశారు.







## మానసికోల్లాస,సృజనాత్మకత చైతన్య సాధనాలు కళలు వికుర్తి లక్ష్మీనారాయణ ప్రధా నోపాధ్యాయుడు.

**వేములవాడ,ఏప్రిల్,15:ప్రజాజ్యోతి**

ప్రపంచ కళా దినోత్సవం సందర్భంగా స్థానిక చిత్రకారుడు ఇందూరి మధును ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ వేములవాడలో శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు వికుర్తి లక్ష్మనారాయణ మాట్లాడుతూ "ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఇటలీ చిత్రకారుడు, శిల్పకారుడు మోనాలిసా చిత్రపటం, ది లాస్ట్ సప్పర్ రచయిత లియోనార్డో డావిన్సీ జయంతి సందర్భంగా ప్రపంచ కళా దినోత్సవం జరుపుకుంటామని,మానవ జీవితంలో కళలు సౌందర్యాను భూతిని ,మానసిక ఉల్లాసాన్ని పెంపొందించే అత్యవసర సాధనాలని, ఇది సంస్కృతిని, సంప్రదాయాలను కాపాడడంతో పాటు, భావోద్వేగాలను వ్యక్తపరచడానికి, సృజనాత్మకతను పెంపొందించడానికి, సామాజిక ఐక్యతకు దోహదపడతాయని, సంగీతం, నృత్యం, చిత్రలేఖనం, శిల్పకళ, సాహిత్య రూపాల్లో కళలు మానవ హృదయాలను హత్తుకుంటాయని, జానపద, సాంప్రదాయ కళలు మానవజాతి మూలాలను సంస్కృతిని, సంప్రదాయాలను తళాత్మక వారసత్వాన్ని తదుపరి తరాలకు అందిస్తాయని, కళలు మనిషికి సౌఖ్యాన్ని, ఆనందాన్ని ఇస్తాయని, ఒత్తిడితోకూడిన జీవితంలో కళలు (సంగీతం, నాట్యం )ప్రశాంతను, మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని, మాటలకు అందరి భావాలను, ఆలోచనలను రంగులు, శబ్దాలు కదలికల ద్వారా కళాకారులు వ్యక్తపరుస్తారని, పిల్లల్లో మరియు పెద్దల్లో సృజనాత్మక ఆలోచన శక్తిని పెంపొందిస్తాయని, నాటకాలు, యక్షగానం, బుర్రకథ వంటి కళారూపాల ద్వారా సామాజిక సమస్యలపై ప్రజలను చైతన్యపరచవచ్చునని, శిల్పకళ, చిత్రలేఖనం, డిజైనింగ్, ఫోటోగ్రఫీ వంటి కళలు నేడు కొత్త ఉద్యోగాలు అవకాశాలు కల్పిస్తున్నాయని, కళలు మానవుల మధ్య అనుబంధాన్ని పెంచుతాయని మరియు క్లిష్ట సమయాల్లో మానసిక ఉపశమనాన్ని ఇస్తాయని, సమాజంలో మానవత్వాన్ని, కళాత్మకతను నిలబెట్టడానికి కళలను ప్రోత్సహించడం, రక్షించడం చాలా అవసరమని"పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ, దాసరి సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు లిక్కిడి మంజుల, యోగా గురువు జక్కని భూపతి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## కెసిఆర్ కప్ 2026 క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్

**ముస్తాబాద్, ఏప్రిల్ 15( ప్రజా జ్యోతి ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో నిర్వహించిన కెసిఆర్ కప్ 2026 క్రికెట్ టోర్నమెంట్ 6వ రోజు ఫైనల్ మ్యాచ్ ఉత్సాహంగా జరిగింది. ముస్తాబాద్1 మరియు పోతుగల్ గన్నేవాని పల్లె ఎంపి టి సి 2 జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్‌కు ట్రాస్ వేసి పోటీ ప్రారంభించారు. గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ఎదుట ఉన్న సమ్మక్కసారలమ్మ ప్రాంగణంలోని క్రికెట్ మైదానంలో జరిగిన ఈ పోటీలో పోతుగల్ గన్నేవాని పల్లె ఎంపీటీసీ 2 జట్టు అద్భుతంగా ఆడి ఘన విజయం సాధించింది. విజేత జట్టుకు రూ.50,000 నగదు బహుమతి అందజేశారు. రన్నర్‌గా నిలిచిన ముస్తాబాద్1 జట్టుకు రూ.20,000 బహుమతి ప్రదానం చేశారు. వ్యక్తిగత పురస్కారాల్లో శేఖర్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకోగా, డి. నవీన్ మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డు గెలుచుకున్నారు. ఈ మ్యాచ్‌ల సందర్భంగా ఆటగాళ్లకు అల్పాహారంగా అరటి పండ్లు మరియు నీటిని మాజీ ఏఎంసీ చైర్మన్ అక్కరాజు శ్రీనివాస్ అందించారు. అలాగే మధ్యాహ్న భోజనాన్ని కొండ శ్రీనివాస్ ఏర్పాటు చేసి జట్లకు అందజేశారు. ఈ బహుమతులను నాఫ్స్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, రాజన్న సిరిసిల్ల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట అగన్న, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు, ముస్తాబాద్ పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఏద్దండి నర్సింహా రెడ్డి, మండల అధ్యక్షురాలు దబ్బేడా రేణుక, మహిళా నాయకురాలు స్వర్ణలత, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు చిగురు నరేష్ తదితరులు అందజేశారు. ఈకార్యక్రమంలోపార్టీనాయకులు,గ్రామ శాఖ అధ్యక్షులు, యువజన నాయకులు, క్రీడాకారులు, అభిమానులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్ విజయవంతంగా ముగియడంతో ముస్తాబాద్ ప్రాంతంలో క్రీడా స్ఫూర్తిమరింత పెరిగింది.

